ప్రజాశక్తి

ఆదివారం 14 డిసెంబర్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

# ఎ.కొండూరులో నిరంతర ఆరోగ్య చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.సుహాసిని

**ప్రజాశక్తి - ఎ.కొండూరు :** ఎ.కొండూరులో విస్తత, నిరంతర ఆరోగ్య చర్యలు చేపడుతున్నామని, రోగుల జీవన ప్రమాణాల పెంపునకు ప్రత్యేక కార్యాచరణ అమలుచేస్తున్నామని ఎన్‌టిఆర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.సుహాసిని తెలిపారు. ఈ చర్యల కారణంగానే సీకేడీ వ్యాధి తీవ్రత తగ్గిందని తెలిపారు. గ్రామస్థాయిలోనే వ్యాధికి జీవనాధార చికిత్సలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఎ.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని నాలుగు పడకల డయాలసిస్ కేంద్రం ద్వారా సేవలు అందుతున్నాయన్నారు. ప్రస్తుతం ఇక్కడ 26 మంది రోగులు ఈ సేవలు పొందుతున్నారన్నారు. విజయవాడకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే రోగులు ఇక్కడ సేవలు పొందుతున్నారన్నారు. ప్రతి డయాలసిస్ రోగికి ప్రభుత్వం ద్వారా నెలకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందుతోందన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సమగ్ర వైద్య పర్యవేక్షణ అందించేందుకు నెఫ్రాలజిస్ట్ ఓపీ సేవలను విస్తరించినట్లు తెలిపారు. ఈ సేవల ద్వారా రోగులకు నేరుగా నిపుణుల సలహాలు, చికిత్స మార్గదర్శకాలు, మందుల సర్దుబాటు, అవసరమైన సూచనలు అందుతున్నాయని.. దీనివల్ల వ్యాధి తీవ్రతను తొలిదశలోనే గుర్తించి నియంత్రించే అవకాశం పెరిగిందన్నారు.

**నిరంతర పర్యవేక్షణ**

జిల్లా కలెక్టర్ మార్గ నిర్దేశనంతో ఎ.కొండూరు ప్రాంతంలో వైద్య ఆరోగ్య శాఖతోపాటు సమన్వయ శాఖల అధికారుల బందాలు నిరంతర పర్యవేక్షణలో ప్రత్యేక సర్వేలు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్వో తెలిపారు. మొదటి సర్వేలో 242 కేసులను గుర్తించగా, ఇటీవలి సర్వే నాటికి ఈ సంఖ్య గణనీయంగా తగ్గిందని తెలిపారు. నిరంతర మందుల వినియోగం, జీవనశైలి మార్పులు, వైద్య పర్యవేక్షణ వల్ల కొందరు రోగులు పూర్తిగా కోలుకోగా, మరికొందరిలో వ్యాధి తీవ్రత తగ్గిందని వివరించారు. డయాలిసిస్ అవసరమైన రోగుల సంఖ్య స్థిరంగా ఉండటం చికిత్సల ప్రభావం ఇచ్చిన ఫలితాలకు నిదర్శనమన్నారు. మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు, పోషక సప్లిమెంట్లు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు నిర్వహిస్తూ రోగుల ఆరోగ్య స్థితిని సమగ్రంగా పరిశీలిస్తుమన్నారు. డయాలిసిస్, ఇతర చికిత్సల కోసం రోగులకు ప్రత్యేక రవాణా సౌకర్యం అందుబాటులో ఉందని, సంక్లిష్ట స్థితిలో ఉన్న రోగులను వారానికి రెండుసార్లు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. తండాల్లో ట్యాంకుల ద్వారా క్రమం తప్పకుండా శుభ్రమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు.

# అమ్మో...ట్రాఫిక్

- అడుగడుగునా జామ్
- విజయవాడలో ప్రయాణీకుల అవస్థలు
- పోలీసులకు కత్తిమీద సాములా నియంత్రణ

**ప్రజాశక్తి - విజయవాడ :** ట్రాఫిక్ రద్దీతో కృష్ణలంక జాతీయ రహదారిపై పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భవానీల 'ఇరుముడులు' కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయా జిల్లాల నుంచి దుర్గగుడికి గత మూడు రోజుల నుంచి యాత్రికుల తాకిడి పెరిగిపోవడంతో కృష్ణలంక జాతీయ రహదారి, పిఎన్ బస్‌స్టేషన్, కృష్ణవేణిఘాట్, దుర్గగుడి ఫ్లైఓవర్, దాని దిగువన, కృష్ణలంక పోలీస్టేషన్, సత్యం హోటల్ సెంటర్, ఫైర్‌స్టేషన్ సబ్‌వే పరిసర ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఏర్పడింది. భవానీ యాత్రికుల రాకతోపాటు రోజువారీగా తరలి వచ్చే ప్రయాణీకులు, ఆర్‌టిసి సర్వీసులు, ఇతర వాహనాల రాకపోకలతో ప్రధాన రహదారితోపాటు కృష్ణలంక తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. భవానీల ఇరుముడుల కార్యక్రమానికి ఆయాశాఖల అధికారులతోపాటు పోలీసు సిబ్బంది ప్రత్యేకంగా కేటాయించిన విధులు నిర్వహిస్తున్నా.. పెరిగిన ట్రాఫిక్ రద్దీ కనుగుణంగా పోలీసు సిబ్బంది లేకపోవడంతో నియంత్రణ ఇబ్బందిగా మారింది. ప్రధానంగా పిఎన్ బస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలతోపాటు రాజీవ్‌గాంధీపార్కు, కృష్ణవేణిఘాట్, దుర్గగుడి ఫ్లైవోర్ పైన, దిగువన, వినాయకుడి గుడి, శనీశ్వరాలయం, బ్యారేజి, దుర్గగుడి, కుమ్మరపాలెం సెంటర్, స్వాతిథియేటర్ వరకు ట్రాఫిక్ స్తంభించిపోతోంది. భవానీల వాహనాలను మళ్లిస్తున్నా ప్రయోజనం ఉండడంలేదు. బస్టాండ్ ఎదురుగా ప్రధాన రహదారి ఇరువైపులా కార్లు, ఆటోలు, ప్రైవేటు బస్సులు నిలుపుదల చేస్తూ ప్రయాణీకుల సహనాన్ని పరీక్షిస్తున్నారు. వీటిని నియంత్రించే పరిస్థితి లేకుండా పోయింది. బస్టాండ్‌వద్ద ఉన్న బాలాజీ హోటల్ సెంటర్ నుంచి కృష్ణలంక పోలీస్టేషన్, రైతు బజార్, బందర్ లాకుల ప్రాంతం వరకు ఎడమవైపున రోడ్డు మార్జిన్‌లో వివిధ రకాల వాహనాలు నిలుపుదల చేస్తున్నందున కిలో మీటరు మేరు ట్రాఫిక్ స్తంభిస్తోంది. పిఎన్ బస్‌స్టేషన్ ప్రాంగణం కూడా ఆర్టీసీ సర్వీసులు, ప్రయాణీకులు, ముఖ్యంగా భవానీల తాకిడితో కిక్కిరిసిపోతోంది. తగిన సంఖ్యలో ప్లాట్‌ఫామ్‌లు లేనందున ఒక బస్సు సర్వీసు వెనుకాల మరో సర్వీసును పార్కింగ్ చేస్తున్నారు. మధ్యాహ్నం, రాత్రి వేళల్లోనైతే తాము ఎక్కాల్సిన బస్సు ఎక్కడ ఉందో వెతుక్కోవడానికి ప్రయాణీకులు అవస్థలు పడాల్సి వస్తోంది. విఎంసి ప్రధాన కార్యాలయం, పొట్టిశ్రీరాములు విగ్రహం, వినాయకుడి గుడి, ఫ్లైఓవర్ దిగువన తదితర ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఏర్పడి, భవానీలతోపాటు సాధారణ ప్రయాణీకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారి నుంచి ఆర్‌టిసి బస్‌స్టేషన్లోకి వెళ్లేక్రమంలో కూడలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పోలీసులకు సవాల్‌గా మారింది. భారీ సంఖ్యలో ఉన్న వాహనాల రాకపోకలతో నాలుగువైపులా నియంత్రణ చేయడం పోలీసులకు తలకు మించిన భారంగా తయారైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పోలీసు సిబ్బందిని పెంచి ట్రాఫిక్‌ను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

# మునేటి ఆయకట్టుకు నీరేదీ?

### రబీ పంటలపైనే రైతులు ఆశలు

నందిగామలో మునేటి ఆయకట్టు పొలాలు

**ప్రజాశక్తి - నందిగామ :** రబీ సాగుకు రైతులు ఎదురుచూస్తున్నారు. అయితే సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. అధిక వర్షాలతో ఖరీఫ్ పంటలు చేతికందక, దిగుబడి లేక రైతులు నష్టపోయారు. ఈ నష్టాల నుంచి తేరుకోవడానికి రబీ పంటలపై ఆశలు పెంచుకున్నారు. తీరా ఎన్‌టిఆర్ జిల్లాలోని మునేటి ఆయకట్టుకు నీటి సరఫరా లేకుండా పోయింది. దీంతో రబీ పంటలను ఎలా దక్కించుకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. మునేటి ప్రధాన కాల్వ ఆయకట్టులో రబీ పంటలను కాపాడుకునే నిమిత్తం ఇసుక కట్టును పోయించడానికి ఎకరానికి వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారు. దీంతో పదెకరాలు సాగు చేస్తున్న రైతు రూ.10 వేలు చెల్లించాల్సి వస్తోంది. ఏటి పట్టు గ్రామాలైన మాగల్లు, సోమవరం, కొండూరు, రామిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో కౌలు రైతుల నుండి కొందరు ఎకరానికి వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారు. మునేటి కాల్వ వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల మీదుగా ప్రవహిస్తుంది. ఈ కాల్వ ఆయకట్టు పరిధిలో 20 వేల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. వత్సవాయి మండలం పోలంపల్లి వద్ద మునేటి ఆనకట్ట నుండి మునేటి ప్రధాన కాల్వకు నీటిని అందిస్తున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఇసుక కట్టను తాత్కాలికంగా ఏర్పాటు చేసినా రైతులపై భారం తగ్గుతుంది. మిర్చి, మొక్కజొన్న పంటలకు నీటి తడులు అవసరమని, ప్రభుత్వ నిధులు మంజూరుకు జాప్యం అవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎకరానికి వెయ్యి రూపాయలు ఇసుక కట్టకు చెల్లించామని చెబుతున్నారు. మునేటికి పోలంపల్లి డ్యాం వద్ద తెలంగాణ పరిధిలో కనుక కట్టకు గండి పడింది. ఈ గండి పూడ్చుడానికి ఇరిగేషన్ శాఖ అధికారులు రూ.71 లక్షలు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు. తెలంగాణ రైతులు తమకు నష్టపరిహారం చెల్లిస్తేనే గండిని పూడ్చనిస్తామని చెబుతున్నారు. ఆనకట్టను ఏర్పాటు చేస్తేనే ఎపి పరిధిలోని ప్రాంతాలకు సాగునీరందుతుంది. ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు స్పందించి ఇసుకకట్టను యుద్ధప్రాతిపదికన పూడ్చడంతోపాటు వారబందీ పద్ధతిలో కాల్వ చివరి ఆయకట్టుకు నీరందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# చలి పంజా

**ప్రజాశక్తి- నందిగామ :** గత వారం రోజుల నుంచి చలి పంజా విసురుతోంది. కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతున్నాయి. ఒక్కసారిగా మారిన వాతావరణంతో ప్రజలు చలికి గజగజా వణికి పోతున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి మొదలుకొని ఉదయం 8 గంటల వరకు రాత్రిపూట చలి తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది చలి ఎక్కువగా ఉంది. గత ఏడాది ఇదే సమయానికి అంతగా చలి అనిపించలేదు. వారం రోజులుగా ఉదయం ఎండ తీవ్రత, రాత్రి సమయంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. చలి తీవ్రతతో చాలామందికి జలుబు, దగ్గు, జ్వరం లాంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా సైనాసైటిస్ సమస్య ఉన్నవారు తుమ్ములుతో బాధపడడం, ముక్కు మూసుకుపోవడం జరుగుతోంది.

## 1.50 లక్షల ధాన్యం కొనుగోలు లక్ష్యం

వార్త 4లో

## ఘనంగా 4 ఆంధ్రా గాళ్స్ ఎన్‌సిసి విజయంత

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** విద్యార్థులు జయాపజయాలను సమదృష్టితో చూడాలని, నాల్గవ ఆంధ్ర గాళ్స్ ఎన్.సి.సి. బెటాలియన్ క్రియాశీలకంగా ఉండటం అభినందనీయమని ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ బలిందర్ సింగ్ అన్నారు. శనివారం విజయవాడ పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్.సి.సి. గాళ్స్ 4(ఎ) బెటాలియన్ విజయంత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేకా రమేష్, సిద్ధార్థ అకాడమి జాయింట్ సెక్రటరీ, కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలితప్రసాద్ మాట్లాడారు. ఉదయం నిర్వహించిన డ్రిల్ కార్యక్రమంలో 16 జూనియర్ వింగ్ స్కూళ్లు, నాలుగు సీనియర్ వింగ్ కళాశాలల నుంచి 683 మంది క్యాడెట్లు పాల్గొన్నట్లు, డిజిటల్ ఇండియా ఫ్లాగ్ ఏరియా ఘనంగా నిర్వహించినట్లు ఈవెంట్ కన్వీనర్, ఎన్.సి.సి. 4 ఎ బాలికల విభాగం ఏ.ఎన్.ఓ. లెఫ్టినెంట్ డాక్టర్ సిహెచ్.వి.రోహిణి కుసుమ తెలిపారు. అనంతరం విజయంత పోటీల్లో విజేతలకు బలిందర్ సింగ్, లలితప్రసాద్, రమేశ్, శ్రీకర సాంబశివరావు, యుగంధర్, ఫ్లగ్ ఇనాక్స్ వెంకటేశ్వర్లు జ్ఞాపికలు అందచేశారు.

# ఫ్రెండ్స్ ఈవెంట్స్ వార్షికోత్సవం

**విజయవాడ :** గాయక మిత్రుల సంస్థ "ఫ్రెండ్స్ ఈవెంట్స్" ప్రథమ వార్షికోత్సవం శనివారం రాత్రి స్థానిక గాంధీనగర్ వి.హెచ్. గ్రంథాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఆర్.వసంతకుమార్ (టీం లీడర్), ఆర్.శ్రీనివాస్, ఎస్.శిరీష, ఆర్.ఎల్.బాలాజీకుమార్, ఎ.స్వాతి, బొబ్బిలి మల్లేశ్వరి, సీహెచ్.రజని, ఆర్.కిరణ్ కుమార్, వి.శ్రీనివాస్ తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు వివిధ సినిమాల్లోని హిట్ సాంగ్స్ పాడి ప్రేక్షకుల్ని అలరించారు. వార్షికోత్సవం సందర్భంగా సంస్థ నాయకుల్ని, గాయనీ గాయకుల్ని పరుచూరి విజయలక్ష్మి, ప్రసన్నా రామన్, చిట్టిబాబు, సీతాదేవి తదితరులు అభినందించారు.

## నాటుకోళ్ల పెంపకానికి ప్రభుత్వ ప్రోత్సాహం కరువు

**ప్రజాశక్తి-వీరులపాడు :** ఎన్‌టిఆర్ జిల్లాలో నాటుకోడి కూరకు మాంసాహారం ప్రియుల్లో మంచి డిమాండ్ ఉంటుంది. విభిన్న రుచులతోపాటు ఆరోగ్యదాయకమైనది కావడంతో అంతా ఇష్టపడతారు. అయితే, ప్రస్తుతం నాటుకోడి కొండెక్కింది. ఇటీవల వచ్చిన వ్యాధులు ప్రభావంతో కోళ్లు భారీగా మృత్యువాత పడి కొరత ఏర్పడటంతో ధర ఆకాశాన్ని అంటోంది. కేజీ మాంసం రూ.600 నుంచి రూ.800 వరకు ధర ఉందంటే డిమాండ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలి. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం నాటు కోళ్ల పెంచడానికి రాయితీలు అందించకపోగా.. కోళ్ల షెడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అందించిన రాయితీని సైతం నిర్లక్ష్యం చేసి అధిక రాయితీ ఉన్న పశువుల షెడ్డు నిర్మాణాలకు ప్రోత్సహిస్తోంది. అధికారులు తమ అనుకూలస్తులకే షెడ్లు కేటాయిస్తోంది.

మార్కెట్లో నాటుకోడికి డిమాండ్ పెరుగుతున్నా రైతులు కోళ్ల పెంపకానికి వెనుకడుగు వేస్తుండడంతో దేశవాళి నాటుకోడి భవిష్యత్తులో కనుమరుగయ్యే, అవకాశం కనిపిస్తోంది. కోళ్ల పెంపకాన్ని ప్రోత్సహించి, రైతులకు అదనపు ఆదాయం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 70 శాతం ఆర్థిక సాయం రైతుల వాటా 30శాతంతో కోళ్ల షెడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రోత్సహించకుండా, 90 శాతం ఆర్థిక సాయం ఉన్న పశువుల షెడ్లకు మాత్రమే ప్రోత్సహించి తమ అనుకూలస్తులకు షడ్లను కట్టబెట్టింది. ఎన్టీఆర్ జిల్లాలో 724 మంజూరు కాగా ఒకటి రెండు మినహా మొత్తం పశువుల షెడ్లే నిర్మించింది. గతంలో స్వయం సహాయక సంఘాలకు మహిళలకు రాయితీపై నాటుకోడి పిల్లలను సరఫరా చేసి కోళ్ల పెంపకాన్ని ప్రభుత్వ ప్రోత్సహించింది. ప్రస్తుతం ఎటువంటి ప్రోత్సవ లేకపోవడంతో నాటు కోళ్ల పెంపకం తగు ముఖం పట్టింది. ప్రత్యేకంగా నాటు కోళ్లు పెంపకానికి రాయితీలు ఇచ్చి రైతులను డ్వాక్రా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తే తప్ప ఉత్పత్తి పెరిగే అవకాశం కనిపించడం లేదు.

దేశవాళీ నాటుకోడి ఇంటి వద్ద ధాన్యం, వివిధ రకాల గడ్డి జాతి మొక్కలు, పురుగులు, నత్తలు వంటి వాటిని ఆహారంగా తీసుకొని సాధారణంగా పెరుగుతుంది. వీటిని రైతులు తమ వ్యవసాయ అనుబంధంగా ఇంటి వద్దనే అదనపు ఆదాయం కోసం పెంచుతున్నారు.

కాలక్రమేపినా నాటుకోడికి డిమాండ్ పెరగడంతో ఉత్పత్తిని పెంచేందుకు కొందరు ప్రత్యేకంగా నాటుకోడి కేంద్రాలు ఏర్పాటు చేసి సంకర జాతి నాటు కోళ్లను పెంచి విక్రయిస్తున్నారు. వీటిలో వనరాజా, గిరి రాజా, రాజేశ్వరి, కడకనాథ్, స్వర్ణ, ధార, సోనాలి, కావేరి, నిరబిక్, కారి శ్యామ, హితకారి, ఉపకారి వంటి జాతులకు చెందిన కోళ్లను పెంచి విక్రయిస్తున్నారు. ఈ జాతులకు చెందిన కోడి మాంసం దేశవాళీ నాటుకోడి మాంసానికి సాటి రాదు. అయినప్పటికీ ఈ జాతులకు చెందిన కోళ్లు సైతం ఒరిజినల్, నాటుకోడి అని చెప్పి కేజీ మాంసం రూ.600 నుంచి రూ.800 వరకు విక్రయిస్తున్నారు. సంకరజాతి, నాటుకోళ్లను ఇళ్ల వద్ద ఉన్న ఖాళీ ప్రదేశాల్లో, మామిడి తోటల్లో పెంచేందుకు ఏర్పాటు చేసి కొంతకాలం పాటు పెంచారు. ఇటీవల వచ్చిన రాణి కట్, కొక్కెర వ్యాధులతో కోళ్లు మృత్యువాత పడటంతో రైతులు కోళ్ల పెంపకానికి వెనకడుగు వేస్తున్నారు. నాటుకోడి మాంసం కొవ్వు తక్కువగా ఉండి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రోగనిరోధక శక్తి పెంచడంలో నాటుకోడి మాంసం పాత్ర ముఖ్యంగా ఉంటుంది. దీనిలో ప్రోటీలు ఐరన్ విటమిన్లు అధికంగా ఉంటాయి. మితంగా తింటేనే అది మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

**IN THE HON'BLE COURT OF THE X ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT : ANAKAPALLI**
**M.V.O.P. 716/2024**

Between:
**Sri Matha Petroleum,**
Rep. by Its Proprietrix Smt.S.Devi ...Petitioner
And
Shivam Naik & 2 others ..Respondents

**NOTICE**

To,
**R-1**: **Shivam Naik,** S/o Jagadish, Hindu, aged: Not Available, R/at D.No.7-1-66/23,Near School Kargil, Kargil, Amarwah Sidhi, MadhyaPradesh. (Driver of the Tipper bearing Reg. No. TS 07 UA 2539)
**R-2**: **Dilip Buildcon Ltd,** Rep.by its Managing Director, Hindu, aged: Not Available, R/at D.No.2-60, Sy.No.15/3A, Chalivendrapalem, Kankipadu, Chalivedrapalem Kankipadu, Krishna District, Andhra Pradesh. (Owner of the Tipper, bearing Reg. No. TS 07 UA 2539)

Please take notice that the above-named petitioner herein have filed the above M.V.O.P. against you and other respondents for claiming compensation and the matter stands posted to **24-12-2025** for your appearance. You are here by required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **24-12-2025** at **10:30 A.M** in the above Court, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**SABBAVARAPU SATISH BABU**
Advocate, Visakhapatnam,
Cell: 9441132345.

**IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE, MACHILIPATNAM**
**E.A. No. 199/2025 in E.P. No. 34/2023 in O.S. No. 380/2010**

Between :
Avula Uma Maheswara Rao .... Petitioner/ Claimant
Vs
1) Komaravolu Padma
2) Komaravolu Ajay
3)Komaravolu Venkat...Respondents/ J.Drs
4) Raavi Srinivasa Rao ... Respondent / D.Hr

**To,**
**R1)** Komaravolu Padma W/o. K.V.S.N.K. Murali @ Murali, R/o. D.No. 24/209, Ramanaidupet, Machilipatnam.
**R2)** Komaravolu Ajay, S/o. K.V.S.N.K. Murali@ Murali, R/o. D.No. 24/209, Ramanaidupet, Machilipatnam.
**R3)** Komaravolu Venkat, S/o. K.V.S.N.K. Murali@ Murali, R/o. D.No. 24/209, Ramanaidupet, Machilipatnam.

పై నెంబరున రెస్పాండెంట్స్ 1 టు 3 యొక్క నోటీసులు అమలు నిమిత్తం ది. 30-12-2025న వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట నేరుగా కానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై పై నెంబరున తమరి యొక్క ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల పై నెంబరున మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

మచిలీపట్నం,
ది.12-12-2025

ఇట్లు
**పేర్ని సురేష్‌బాబు**
**న్యాయవాది**
**మచిలీపట్నం**
**సెల్ : 9346422969**

**IN THE COURT OF THE III ADDL CIVIL JUDGE( JUNIOR DIVISION) AT VIJAYAWADA**
**O.S.No.185/2023**

Between:
M/s Lakshmi Finance Reptd by G.P.A Holder G.Suresh ...Plaintiff
And
Meeniga Sanjeeva Rayudu and Another ...Defendants

To,
**Defendant No.1:** Meeniga Sanjeeva Rayudu, S/o Sanjeevaiah, Hindu, aged about 27 years, R/o. Block No.74, FF-4, Ajithsingh Nagar, Vambay Colony, Vijayawada, NTR District-520015.
**Defendant No.2:** Chakka Lokesh Kumar, S/o. Srinivasa Rao, HIndu, aged about 35 years, R/o. D.No.43-146-9, Sundaraiah Street, Near Pipula Road, Vijayawada, NTR District-520015.

పై నెంబరు దావా ప్రొసిడింగ్స్‌లో ఒకటి మరియు రెండవ ప్రతివాదులకు వాది పంపిన నోటీసులు అందకపోవుట వలన పై తెలిపిన కోర్టు నందు ది. 02-01-2026వ తేదీన ఉదయం గం.10-30 ని॥లకు ప్రత్యక్షంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు కానిచో సదరు దావా ప్రొసిడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు**
వాయిదా తేది:02-01-2026

ఇట్లు
**I.VENKATESWARA RAO, B.Com., B.L.,**
**I.VIKRAM KUMAR, B.A., L.L.B.,**
**ADVOCATES,**
**#29-27-66, Suryanrayana Street, Suryaraopet, Vijayawada-520002, Cell Nos.9848150815, 9502368338.**

**మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్) విజయవాడ**
**E.P.No.74/2023 in O.S.No.217/2021**

బిట్వీన్:
విష్ణుభట్ల చిద్రూప లక్ష్మి భర్త విష్ణుభట్ల విద్యా సాగర్, వయస్సు 55 సం.లు, నివాసము ప్లాట్ నెం.1, JMD భవన్, లయన్స్ క్లబ్ రోడ్, BSNL భవన్ ఎదురుగా, చుట్టుగుంట, విజయవాడ, కృష్ణా జిల్లా. ..డిక్రీ హోల్డర్
మరియు
శనగల బాలాజీ రావు తండ్రి లేటు సుబ్బారావు, వయస్సు 55 సం.లు, నివాసము డోర్.నెం.21-10-61, 1వ లైన్, STPM, SRWA-152, రైల్వే కాలనీ, శ్రీనగర్, విజయవాడ, కృష్ణా జిల్లా. ...జడ్జిమెంట్ డెటార్

పై నెంబరు ఇ.పి నందు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం D.H.R కు J.D.R యొక్క స్థిరాస్తి ద్వారా డిక్రీ బాకీ వసూలు కొరకు ఇ.పి దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు J.D.R యొక్క సంపూర్ణ స్వాధీనహక్కు భుక్తముల గల J.D.R కు 1/2 హక్కు గల క్రింది షెడ్యూలు ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు కోర్టు వారి ఆదేశము ప్రకారము ది.05-01-2026 ఉదయం గం.10-30ని.లకు సదరు గౌరవ కోర్టు హాలు నందు వేలం వేయబడును. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొని పాడుకొనగలరని యావన్మందికి తెలియజేయట మైనది.

**షెడ్యూలు:** కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ సబ్ రిజిష్టారు వారి యిలాకా విజయవాడ, శ్రీనగర్ కాలనీ NTS No.69, రెవిన్యూ వార్డు నెం.14, బ్లాక్ నెం.27, T.S No.19, మునిసిపల్ వార్డు నెం.43, అసెస్మెమెంట్ నెం.1073053681, డోర్ నెం.21-10/3-28/2, దాఖలా 90 చ.గ.లు గల నివేశన స్థలమునకు హద్దులు:
**తూర్పు:** ఇతరుల యొక్క ఆస్తి
**దక్షిణం:** రోడ్డు
**పడమర:** ఇతరుల యొక్క ఆస్తి
**ఉత్తరం:** ఇతరుల యొక్క ఆస్తి
పైన పేర్కొన్న షెడ్యూల్ ఆస్థిలో J.D.R కు గల 1/2 వాటా యొక్క విలువ
D.H.R Value Rs.30,00,000/-
Ameena Value Rs.35,00,000/-
Market Value Rs.13,95,000/-

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**
**పసుమర్తి లక్ష్మి ప్రభాకర్,**
**ఆకుల సంధ్య,**
**న్యాయవాదులు,**
**కృష్ణలంక, విజయవాడ-520013,**
**సెల్ నెం.9440138181, 9293858928.**

**IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE, AT VIJAYAWADA**
**OS No 1492/2022**

Between:
K.Eswar Prasad ...Plaintiff
And
Rabia Sultana & Others
**Defendant No.2:**
Syed Imran, S/o. Syed Meer Hyder, R/o. D.No.41-28/6-86, Siddem krishna Reddy Street, Ranigari Thota, Krishnalanka, Vijayawada.
**Defendant No.4:**
Rajia Sultana, D/o. Syed Meer Hyder, R/o. D.No.41-28/6-86, Siddem krishna Reddy Street, Ranigari Thota, Krishnalanka, Vijayawada. ...Defendants

పై నంబరు గల దావాను వాది గారు ప్రాంశరీ నోటు రికవరీ నిమిత్తము ప్రతివాదులైన 1 టు 4 వారలపై శ్రీ కోర్టు వారి ఎదుట దాఖలు పరచినారు. సదరు ప్రతివాదులైన Defendant No.2 అయిన Syed Imran, S/o. Syed Meer Hyder, R/o. D.No.41-28/6-86, Siddem krishna Reddy Street, Ranigari Thota, Krishna lanka, Vijayawada. మరియు Defendant No.4 Rajia Sultana, D/o. Syed Meer Hyder, R/o. D.No.41-28/6-86, Siddem krishna Reddy Street, Ranigari Thota, Krishnalanka, Vijayawada. వారలు శ్రీ కోర్టు వారి నోటీసులు అందుకొనక జాప్యం చేయుచున్నారు. కావున Defendant No.2 మరియు 4 వారల హాజరు నిమిత్తము 06-01-2026వ తేదిన వాయిదా వేసినారు. సదరు Defendant No.2 మరియు 4 వారలు 06-01-2026వ తేదీ ఉదయం 10-30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కాని ఎడల వారి పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

వాయిదా 06-01-2026
**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో ప్రకటించటమైనది)**

ఇట్లు
**Mr.R.V.Rama Krishna,**
**J.Dileep Kumar,**
**Advocates, Vijayawada-2**
**Cell:9440175910.**

**IN THE COURT OF THE XI ADDITIONAL DISTRICT JUDGE AT GUDIVADA**
**IA; 918/2023 in ASNo. /2023**

Between:
1.Smt.Ballapuri Dhanalakshmi
2.Daggu Padmavathi @ Jayasree
3.Kurra Subramaneswari@ Malleswari
...Petitioners/Appellants
And
1.Boda Lakhsmi Sarasvathi
2.Boda (Vyasam) Rajyalakshmi
3.Boda Virat Babu
4.Ballapuri Prakash Rao
5. Manchala Sujatha(Ballapuri)
...Respondents/Respondents
**(R2).** Boda(Vyasam) Rajyalakshmi W/o. Naresh, House Wife, R/o. Kondapavuluru Post, Mustabad Village, Gannavaram Mandalam, Krishna District.
**(R3).** Boda Virat Babu S/o. Late Boda Arjuna Rao, R/o. Kondapavuluru Post, Mustabad Village, Gannavaram Mandalam, Krishna District.

పై నంబరు గల అప్పీలు ను పిటీషనరు రెస్పాండెంట్సు 1 టు 5 వారల పై దాఖలు చేసినారు. సదరు అప్పీలు లోని IA No 918/2023 పిటిషన్‌ను అప్పీలును స్వీకరించమని దాఖలు చేసినారు. సదరు పిటిషన్‌లోని రెస్పాండెంటు నెం.2 Boda(Vyasam) Rajyalakshmi W/o. Naresh, House Wife, R/o. Kondapavuluru Post, Mustabad Village, Gannavaram Mandalam, Krishna District. మరియు రెస్పాండెంటు నెం.3 అయిన Boda Virat Babu S/o. Late Boda Arjuna Rao, R/o. Kondapavuluru Post, Mustabad Village, Gannavaram Mandalam, Krishna District. వారు నోటీసులు అందుకొనక జాప్యం చేయుచున్నారు. సదరు R2 మరియు R3 వారల హాజరు నిమిత్తం తేది 29-01-2026 న వాయిదా వేసినారు. కావున రెస్పాండెంట్సు 2 మరియు 3 వారలు 29-01-2026వ తేదీ ఉదయం 10-30 ని॥లకు స్వయముగా కానీ ప్లీడరు గారి ద్వారా కానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కాని ఎడల శ్రీకోర్టువారు వారి పరోక్షమున తీర్మానించెదరు.

వాయిదా: 29-01-2026
**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో ప్రకటించటమైనది.)**

ఇట్లు
**Mr.R.V.Rama Krishna,**
**Mr.Oguluri Siva Ramakrishna,**
**Mr.J.Dileep Kumar,**
**Advocates, Vijayawada,**
**Cell No.9440175910, 9948942427.**

మాట్లాడుతున్న సింహాద్రి రమేష్

## కోటి సంతకాల సేకరణ

**ప్రజాశక్తి-చల్లపల్లి :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సేకరించిన కోటి సంతకాల ప్రతులను ఈనెల 15వ తేదీన మచిలీపట్నంలోని వైసిపి జిల్లా పార్టీ కార్యాలయం నుంచి విజయవాడ సెంట్రల్ ఆఫీసుకుకు తరలిస్తున్నట్లు మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు శనివారం తెలిపారు. శనివారం చల్లపల్లిలో సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా బూత్ లెవల్ కమిటీ ఆధ్యక్షులు మద్ది చిన్న, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి గాజుల జయగోపాల్, చల్లపల్లి జడ్పిటీసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, వివిధ హెూదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ త్రో బాల్‌లో పెడన మండలానికి ప్రథమస్థానం

**ప్రజాశక్తి-పెడన :** మచిలీపట్నంలోని స్థానిక నేషనల్ కాలేజీలో శనివారం జరిగిన ఉమెన్స్ త్రోబాల్ పోటీలలో మచిలీపట్నం డివిజనల్ స్థాయిలో పెడన మండలం ఉమెన్స్ త్రోబాల్ జట్టు ప్రథమ స్థానం సాధించి జిల్లా పోటీలకు ఎంపికయింది. ఈ పోటీలలో గెలిచిన టీం సభ్యులను మచిలీపట్నం డివిజన్ ఉపవిద్యా శాఖ అధికారి శేఖర్ సింగ్, కృష్ణాజిల్లా స్కూల్ గేమ్ సెక్రెటరీ మత్తి అరుణ అభినందించారు. అలాగే ద్వితీయ స్థానం సాధించిన చల్లపల్లి జట్టుని కూడా అభినందించారు. పెడన జట్టుకు కోచ్ గా పి డి గండు నరసింహారావు చల్లపల్లి జట్టుకు కోచ్ గా లక్ష్మి వ్యవహరించారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ :** మచిలీపట్నం నేషనల్ కాలేజీలో శనివారం జరిగిన ఉమెన్స్ త్రోబాల్ పోటీలలో భాగంగా మచిలీపట్నం డివిజనల్ స్థాయిలో చల్లపల్లి మండలం జట్టు ద్వితీయ స్థానం సాధించినది. పోటీలలో గెలిచిన టీం సభ్యులను మచిలీపట్నం డివిజన్ ఉపవిద్యా శాఖ అధికారి శేఖర్ సింగ్, కృష్ణాజిల్లా స్కూల్ గేమ్ సెక్రెటరీ మత్తి అరుణ అభినందించారు. గురుకుల పాఠశాల హెచ్ యమ్ అరుణ.పురిటిగడ్డ హైస్కూలు ప్లస్ పి.డి రాణి, తెలుగు టీచర్ ఓలేటి ఉమాసరస్వతి మొదలగు వారు ఈ ఆటల పాల్గొన్నారు. చల్లపల్లి జట్టుకు యార్లగడ్డ శ్రీలక్ష్మి కోచ్ గా వ్యవహరించారు.

## దుప్పట్లు పంపిణీ

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** కేసీపీ కర్మాగార సమీపాన ఎస్టీకాలనీలో పేదలకు మధుతల్లీ చారిటీ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకుడు వెంకటరమణ వంద ఆహార పొట్లాలు, తిరువూరు మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి సహకారంతో ఆమె తరపున దిరిశం ప్రేమాకర్ 50 మందికి దుప్పట్లు శనివారం పంపిణీచేశారు. ఏజీఅండ్ఎస్ కళాశాల ఎన్సీసీ క్యాడెట్లు సాయిరాఘవ, మణికుమార్, ఉమాశంకర్, శర్మ సేవలందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల డైరెక్టర్ వినయ్కుమార్ మాట్లాడుతూ గుడిసెల్లో నివసిస్తూ చలికి ఇబ్బంది పడుతున్న వారికి దుప్పట్లు, ఆహారం అందజేసేందుకు ముందుకు వచ్చిన దాతలు అభినందనీయులన్నారు.

# న్యాయం చేయాలని డ్వాక్రా మహిళల వినతి

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని లంకమ్మ మాన్యంలో డ్వాక్రా మహిళల డబ్బులు సుమారు 25 లక్షల రూపాయలు కాజేసి ఊరు నుంచి కుటుంబంతో సహా పారిపోయిన బుక్ పేపర్ విశ్వనాథపల్లి నాగమల్లేశ్వరిను కనిపెట్టి తమ డబ్బులు ఇప్పించాలని డ్వాక్రా మహిళలు కోరారు. భాగ్యశ్రీ, యాసిన్, మరియమ్మ గ్రూపు సభ్యుల సంతకాలను ఫోర్జరీ చేసి డ్వాక్రా మహిళల సొమ్ముతో నాగమల్లేశ్వరి గత నెల 12వ తారీకు ఊడాయించిందని, ఈవిషయం కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో ఆమెపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు తమకు ఎలాంటి న్యాయం జరగలేదంటూ గ్రూపు సభ్యులు వాపోతున్నారు. ఈ సమస్యపై అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ దృష్టి కూడా తీసుకువెళ్లామని సభ్యులు చెబుతున్నారు. దీంతో సమస్య పరిష్కారం కాకపోవడంతో స్థానిక మీడియాను బాధితులు ఆశ్రయించారు. డ్వాక్రా రుణాలకు సంబంధించి ఒక బ్యాంకు నుంచి ఇంకో

బ్యాంకుకు మార్చాలని ఒక్కొక్కరి దగ్గర 20 వేల రూపాయలు వసూలు చేసిందని, గ్రూపులో కొత్తవారు చేరాలంటే వారి వద్ద నుండి 35 వేల రూపాయలు తీసుకొని గ్రూపులో చేర్పించిందని ఇలాంటి వాటికి పాల్పడిన నాగమల్లేశ్వరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. కూలి నాలి చేసుకొని జీవనం సాగించే తమను ఇంత మోసం చేసిన నాగమల్లేశ్వరి ఆచూకీ కనిపెట్టి తమకు న్యాయం చేయాలని కోరారు.

## ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ప్రారంభం

**ప్రజాశక్తి-గుడివాడ :** రాష్ట్రంలో క్రీడల అభ్యున్నతికి సిఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో గుడివాడ సబ్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల క్రీడా పోటీలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ చదువులో, ఆటోలో నిత్యం విద్యార్థులను ప్రోత్సహించే ఉపాధ్యాయులు,ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో

క్రీడాకారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ఎంఇఒ బాలాజీ, టిడిపి నాయకులు నిమ్మగడ్డ సత్యసాయి, కడియల గణేష్, చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, ఏసుపాదం, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, సబ్ డివిజన్ పరిధిలోని గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు, గన్నవరం, ఉంగుటూరు, పెదపారుపూడి, బాపులపాడు, మండలాల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

## శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాలలో రక్తదాన శిబిరం

**ప్రజాశక్తి ఉయ్యూరు :** కలవపాముల శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ రూరల్, వీకేఆర్, విఎన్బి పాలిటెక్నిక్ పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితమెగా వైద్య, రక్తదాన శిబిరంలో 150 మంది విద్యార్థులు రక్తదానం చేయగా పలువిభాగ డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు. వైద్యశిబిరాన్ని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్వి రమణ ప్రారంభించి మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ప్రమాదంలో ఉన్నవారికి తోడ్పడిన వారవుతారని, విద్యార్థి దశనుంచి సేవాకార్యక్రమా లు అలవరుచుకోవడం మానవత్వానికి తార్కాణం అన్నారు. వైద్య శిబిరంలో వాసన్ ఐకేర్ వైద్యుడు రాకేశ్ నేత్రపరీక్షలు, వేద హాస్పిటల్ ఎముకలు, కీళ్ల వైద్యులు సువర్ణబాబు, జి.చం ద్రమౌళి, చర్మవ్యాధుల నిపుణులు భవాని, ఉదయశ్రీవాణి, క్యాపిటల్ హాస్పిటల్ వైద్యుడు సాయిరామ్ జనరల్ మెడిసన్, ఫర్జాన గైనకాలజీ పరీక్షలు చేయగా దంత వైద్య నిపుణులు దంత పరీక్షల చేశారు. శిబిరంలో 750 మందికి పైగా వైద్యసేవలు నిర్వహిం చి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ జన్ను శివకుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## బుద్ధప్రసాద్‌కు సత్కారం

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** బర్రంకల గ్రామానికి రూ 2.50 కోట్లు మంజూరు చేయించినందుకుగాను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను ఆ గ్రామస్తులు సత్కరించారు. శనివారం అవనిగడ్డలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాదును వారి కార్యాలయంలో కలసి సత్కరించారు. బర్రంకల -నాలి ప్రధాన రహదారి 4.548 కిలోమీటర్ల మేరకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. యువ నాయకులు మండలి వెంకట్రాం, ప్రముఖ పారిశ్రామికవేత్త గోపాలం వెంకటేశ్వరరావు, గ్రామ సొసైటీ చైర్మన్ తోట శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విరాటి శిరీష,కమతం. నరేష్ పాల్గొన్నారు.

## 15న ర్యాలీ విజయవంతం చేయండి

**ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి మండల పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు., ఈ కార్యక్రమంపై అనూహ్య స్పందన వచ్చిందని, ఈనెల 18న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గవర్నర్‌ను కలిసి ప్రజల అభిప్రాయాన్ని తెలియజేస్తారన్నారు. కేంద్ర కార్యాలయానికి పంపించే కోటి సంతకాల సేకరణ ప్రతుల వాహనాలకు ఈనెల 15వ తేదీన జెండాఊపి ప్రారంభిస్తామని, అనంతరం జిల్లా కేంద్రాల్లో ర్యాలీ నిర్వహిస్తామని, ఈ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు. మోపిదేవి మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి), నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు బండారు సూరిబాబు, నాగయతిప్ప మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గరికిపాటి గోవింద్, ఉత్తర చిరువోలులంక సర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**ప్రజాశక్తి-గుడివాడ :** శ్రీకష్ణ యాదవ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో శనివారం వృద్ధులకు భోజనం అందజేశారు. స్థానిక పాటిమిద గల కరుణాపీఠంలోని వృద్ధులకు యాదవ రాష్ట్ర యూత్ అధ్యక్షులు నాలి బాలాజీ పుట్టినరోజు పురష్కరించుకుని వృద్ధులకు భోజనాలు అందజేశారు. బొగ్గరపు తిరుపతయ్య, జాజుల తాతారావు, పాపారావు పాల్గొన్నారు.

## 'విశ్వభారతి'లో పేరెంట్స్ డే వేడుకలు

**ప్రజాశక్తి-గుడివాడ :** విశ్వభారతి హమ్మింగ్ బర్డ్స్‌లో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు పొట్లూరి శ్రీమన్నారాయణ, డైరెక్టర్ ఆర్.మంజులు మాట్లాడుతూ పిల్లలు పెద్దలపట్ల గౌరం, కుటుంబ విలువలు పెంపొందించడంలో అనుభవాలు ఎంతో విలువైనవి అన్నారు. అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలను అభినందించి ఆట పాటలతో అలరించారు. అనంతరం వివిధ పోటిలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.రాధ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

**ప్రజాశక్తి-ఉంగుటూరు :** మండలంలోని ఉషారామా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా 6వ రోజు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం నారయ్య అప్పారావు పేట గ్రామంలో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణపై అవగాహన కల్పించడం లక్ష్యంగా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని ప్రధాన రహదారులు, వీధులు, పాఠశాల ప్రాంతాల్లో శుభ్రత చర్యలు చేపట్టారు. వారు చెత్తను సేకరించి, కాలుష్య నివారణ గురించి గ్రామస్థులకు వివరించారు. అంతేకాకుండా, పచ్చదనం పెంపొందించడానికి గ్రామంలో 50 మొక్కలను నాటారు. ఈ మొక్కల సంరక్షణ గురించి కూడా గ్రామస్థులకు సూచనలు చేశారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

**ప్రజాశక్తి-పామర్రు :** పామర్రు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పామర్రు సచివాలయం వద్ద ప్రగతి పథంలో మన పామర్రు కార్యక్రమంలో భాగంగా"ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా అభ్యర్థనలు స్వీకరించి, పారదర్శకంగా పరిష్కారాలు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తెలిపారు. ప్రజా దర్బార్‌లో మొత్తం 25 సమస్యలు నమోదు కాగా, వాటిలో 8 సమస్యలకు అక్కడికక్కడే తక్షణ పరిష్కారాలు అందించారు. మిగతా ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు ప్రారంభించినట్టు పేర్కొన్నారు. ఈసందర్భంగా పి4 పథకం ద్వారా పమిడిముక్కల మండలం గురజాడ గ్రామం మట్టా సునీతకి 5 వేల రూపాయల చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు పరస సుబ్రహ్మణ్యం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నూకారుపు వీరఆంజనేయులు, రామవర పంచాయతీ సభ్యుడు మంతెన రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం నుండి అజ్మీర్‌కు ప్రత్యేక రైలు

**ప్రజాశక్తి - విజయవాడ సిటీ:** అజ్మీర్ యాత్రకు వెళ్లే యాత్రికుల కోసం ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినందుకు కూటమి నేతలకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మచిలీపట్నం నుండి అజ్మీర్‌కు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైలును ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కొల్లు రవీంద్ర, ఎంపి బాలశౌరి వల్లభనేని, ఎపిఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుకు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్ కృతజ్ఞతలు తెలిపారు. అజ్మీర్ షరీఫ్ ఉర్స్ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి, ముఖ్యంగా మచిలీపట్నం పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాణించనున్న నేపథ్యంలో ఈ ప్రత్యేక రైలును ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని హసీమ్ బేగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు ప్రెసిడెంట్ భాషా, సయ్యద్ ఖాజా , ఫిరోజ్ , బాజాని , అజీమ్ , ఖాదర్, గడ్డం రాజు పాషి, కూటమి మైనార్టీలు పాల్గొన్నారు.

## భవానీలకు అల్పాహారం పంపిణీ

**ప్రజాశక్తి - విజయవాడ సిటీ :** స్థానిక బ్రాహ్మణ వీధిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత వసంత మల్లికార్జున దేవస్థానం ఆధ్వర్యంలో భవానీలకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పాలక మండల ప్రతినిధి శన్నటి చిన్న ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన దేవతామూర్తులను బుద్ధువారి గుడి చైర్మన్ పిల్లా సుదర్శన్‌రావు ఆవిష్కరించారు. అనంతరం భవానీ దీక్షల విరమణలో భాగంగా గిరి ప్రదక్షిణ చేస్తున్న భవానీలకు పాలు, బిస్కెట్లు, పండ్లు వంటి తినుబండారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలి మండలి సభ్యులు ఉప్పాడి రాము, ఆలయ పూజారులు సుబ్రహ్మణ్యం, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రి పై భవానీల రద్దీ

**ప్రజాశక్తి- విజయవాడ సిటీ :** ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం శనివారం భవానీ దీక్ష దారులతో కిటకిటలాడింది. ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు దీక్ష విరమణలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుంచి మాల ధారణల విరమణ కోసం తరలివస్తున్న భవానీలతో ఇంద్రకీలాద్రిత పాటు కొండ దిగున ప్రాంతాలు ఎరుపు రంగును పులుముకున్నాయి. వేకువ జామునే భవానీలు తరలిరావడంతో క్యూ లైన్లు రద్దీగా మారాయి. భవానీల రద్దీని దృష్టిలో ఉంచుకొని దేవస్థాన అధికారులు మాలదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు. జిల్లా రెవెన్యూ, పోలీస్, కార్పొరేషన్ తోపాటు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో దీక్ష విరమణ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాక ష?, ఈవో సీనా నాయక్ వెల్లడించారు. ఆదివారం భవానీల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలియజేశారు. 15వ తేదీ ఉదయం నూతన యాగశాలలో నిర్వహించే పూర్ణాహుతితో దీక్ష విరమణ ఉత్సవాలు ముగుస్తాయని తెలియజేశారు.

## నవజీవన్ బాల భవన్‌లో కేర్ అండ్ కమ్యూనిటీ ప్రోగ్రాం

**విజయవాడ :** విజయవాడ నవజీవన్ బాల భవన్ సంస్థ వారు కేర్ అండ్ కమ్యూనిటీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్‌ను ఉద్దేశించి నవజీవన్ బాల భవన్ ప్రోగ్రామ్ మేనేజర్ ఎండి వసంత కుమారి మాట్లాడుతూ మన బస్టాండ్ చుట్టుపక్కల ఏరియాలో ఎవరైనా పిల్లలు మత్తు పదార్థాలు తీసుకుంటున్న, స్కూల్ మానేసి తిరుగుతున్న, తమకు తెలియ తెలియపరచాలని కోరారు. ఎవరైనా ఇలా ఉంటే పెజ్జొనిపేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రాన్ని పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లీనింగ్ సూపెర్వైసర్ ఎస్‌కె బాజీ, డిబి లెర్నింగ్ సెంటర్ టీచర్ టి.శ్రావణి పాల్గొన్నారు.

# 1.50 లక్షల ధాన్యం కొనుగోలు లక్ష్యం

### • జిల్లా పౌర సరఫరాల మేనేజర్

**ప్రజాశక్తి-విజయవాడ :** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో (2025-26)లో ఎన్‌టిఆర్ జిల్లాలో మొత్తం 1.50 లక్షల టన్నుల ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వం నేరుగా రైతుల నుండి కొనుగోలు చేస్తుందని జిల్లా సివిల్ సప్లయిస్ మేనేజర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలుకు జిల్లాలో ఏర్పాటు చేసిన 148 రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. వీటిని అక్టోబర్ 17 నుండి దశలవారీగా ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 139 కేంద్రాలు కార్యకలాపాలను ప్రారంభించాయని తెలిపారు. తిరువూరు డివిజన్లో 54, నందిగామ డివిజన్లో 47, విజయవాడ డివిజన్లో 38 కేంద్రాలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని తెలిపారు. సుమారు 18.75 లక్షల గోనె సంచులు అవసరం అవుతాయని, ప్రస్తుతం జిల్లాలో మొత్తం 25,24,050 సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తిరువూరు డివిజన్లో 14,00,600 సంచులు, విజయవాడ డివిజన్లో 6,00,200, నందిగామ డివిజన్లో 5,23,250 సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గత ఖరీఫ్ 2024-25 సీజన్లో నవంబరు వరకు మొత్తం 48,525.160 టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ 2025-26 సీజన్లో ఇప్పటివరకు 79,503 టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 10,514 మంది రైతుల నుండి ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి రూ.160.62 కోట్ల నగదు మొత్తాన్ని 24 గంటలలోపే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. వాహనాల వినియోగంలో కూడా గణనీయమైన పెరుగుదల నమోదైందని పేర్కొన్నారు. 2024-25 సీజన్లో 433 వాహనాలు మాత్రమే అందుబాటులో ఉండగా, ప్రస్తుత సీజన్లో 1,599 వాహనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో తిరువూరు డివిజన్లో 789, విజయవాడ డివిజన్లో 364, నందిగామ డివిజన్లో 446 ఉన్నాయని తెలిపారు. తుఫాను ప్రభావాన్ని దష్టిలో ఉంచుకొని, కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడంతోపాటు సురక్షిత ప్రాంతాలకు తరలించామని, ధాన్యం తడవకుండా ముందస్తుగా 2,200 తార్పాలిన్లను పంపిణీ చేశామని తెలిపారు.

## 15న పిజిఆర్ఎస్ రద్దు

### • ఇన్ఛార్జి కలెక్టర్

**ప్రజాశక్తి-విజయవాడ :** భవానీ దీక్షల విరమణ కార్యక్రమం 15వ తేదీ వరకు జరగనుందని, ఈ కార్యక్రమం నిర్వహణ విధుల్లో జిల్లా అధికారులు నిమగ్నమై ఉన్నందున ఈ నెల 15న కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) జిల్లాస్థాయి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎస్.ఇలక్కియ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి సోమవారం నుంచి జిల్లాస్థాయి పేజీఆర్ఎస్ కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను వెబ్సైట్‌లో Meekosam.ap.gov.inవెబ్‌సైట్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని ఇంచార్జి కలెక్టర్ ఇలక్కియ తెలిపారు. దీనిని ప్రజలు గమనించి సహకరించాలని కమిషనర్ కోరారు.

## పట్టాదారులకు హక్కులు కల్పించాలి

**ప్రజాశక్తి - విజయవాడ సిటీ :** పశ్చిమ నియోజకవర్గంలోని పట్టాదారులందరికీ సంపూర్ణ హక్కులు కల్పించాలని బిసి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలిపారు. స్థానిక కేఎల్ రావునగర్లోని బిసి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ పశ్చిమ ః నియోజకవర్గంలోని కేటీ రోడ్డుకు కొండ వైపు ఉన్న ప్రాంతంలో గజం లక్ష రూపాయలుపైబడి విలువ ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ లేకపోవడం వల్ల ధర పలకడం లేదని పేర్కొన్నారు. బిల్డింగులకు బిల్డింగ్ రెగ్యులైజేషన్ స్కీంలో అప్లై చేసుకోవాలంటే కనీసం వ్యాల్యుయేషన్ సర్టిఫికెట్ కూడా పొందలేని దుస్థితిలో ఉన్నారన్నారు. కొండ ప్రాంత వాసులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతోపాటు స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేను తమ అసోసియేషన్ తరపున కలిసి వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్విరావ్, ప్రధాన కార్యదర్శి అప్పారావు యాదవ్, ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించొద్దు

### • మాజీ మంత్రి వెలంపల్లి

**ప్రజాశక్తి- విజయవాడ సిటీ :** మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరిచొద్దని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తెలిపారు. శనివారం బ్రాహ్మణ వీధిలోని తన కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా సేకరించిన సంతకాల సేకరణ పత్రాలను ఈ నెల 15న విజయవాడ చుట్టుగుంట సెంటర్ నుంచి శిఖామణి సెంటర్ వరకు ప్రదర్శనగా బయలుదేరి తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో పశ్చిమ నియోజకవర్గంలోని వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తోపాటు, ప్రజా సంఘాలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

## పొగాకు దుష్ఫలితాలపై అవగాహన

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

పొగాకు వాడటం వలన వచ్చే దుష్ఫలితాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రముఖ ఆరోగ్య నిపుణులు రాజేష్.పి.అన్నారు. నగరంలోని ఓ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఇటీవల జెనీవాలో జరిగిన పొగాకు నియంత్రణపై జరిగిన సదస్సులో తీసుకోవాల్సిన అంశాల గురించి తెలిపారు. పొగాకు వినియోగం తగ్గించాల్సిన అవసరం ఉందని అన్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఎప్పటికీ అంతం కాని యుద్ధం, సంపూర్ణ నికోటిన్ వ్యతిరేక ప్రచారాలలో అపరిమిత పెట్టుబడికి బదులుగా, మనకు సైంటిఫిక్ ఆధారాల ఆధారంగా ఒక సౌకర్యవంతమైన ప్రజారోగ్య వ్యూహం అవసరమని తెలిపారు.

## భవానీలకు సదుపాయాలు పెంచాలి

**ప్రజాశక్తి-విజయవాడ :** భవానీ దీక్ష విరమణలకు వచ్చే భక్తుల రద్దీ పెరుగుతున్నందున ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు మంచినీటి సదుపాయాలు, ఇతర సదుపాయాలు అదనంగా పెంచి, ఎక్కడా వారు ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం శాఖాధిపతులు, భవానీ దీక్ష విరమణ విధుల్లో ఉన్న వారితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో భవానీ దీక్షల విరమణల ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, మూడు షిఫ్ట్‌లలో సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, విధుల్లో సమయపాలన ఉండాలని, తాగునీరు పంపిణీలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు భవానీ భక్తులకు పాలు, బిస్కెట్ల పంపిణీలో ఎటువంటి లోపం ఉండరాదని తెలిపారు. మరుగుదొడ్ల పరిశుభ్రత విషయంలో అలసత్వం వహించరాదని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ప్రతి గంటకు విజయవాడ నగరపాలక సంస్థ వారు భవాని దీక్షల విరమణ సమయంలో కల్పిస్తున్న సౌకర్యాల ప్రతి అంశంపై నివేదికను సమర్పించాలని, సౌకర్యాలలో ఎటువంటి లోపం గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, డ్రోన్లతో నిరంతరం సర్వే చేస్తూ పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, చెప్పుల స్టాండ్లు, పాలు, బిస్కెట్ల వంటి విషయాల్లో లోపం కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఘాట్ల వద్ద భవాని దుస్తుల తొలగింపు చర్యలు ఎప్పటికప్పుడు జరుగుతూ ఉండాలని, కన్వేయర్ బెల్ట్ ద్వారా నిరంతరం భవాని దుస్తులను తొలగిస్తుండాలని ఆదేశించారు.

## రామిశెట్టి హస్వంత్ దీపక్‌కు ఘనస్వాగతం

**విజయవాడ :** విజయవాడ కృష్ణలంకలోని కృష్ణచైతన్య స్కూలులో తొమ్మిదోతరగతి చదువుతున్న రామిశెట్టి హస్వంత్ దీపక్ 63వ జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్‌లో సిల్వర్‌మెడల్ పొందాడు. కేంద్రప్రభుత్వ క్రీడలు, యువజన సర్వీసుల శాఖతోపాటుగా స్పోర్ట్స్ అథార్టీ ఆఫ్ ఇండియా, రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విశాఖపట్టణంలో ఇటీవల జరిగిన 63వ నేషనల్ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్-2025లో హస్వంత్‌కు సిల్వర్‌మెడల్ లభించింది. ఇటీవల పంజాబ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మధ్య సబ్ జూనియర్స్ విభాగంలో పోటీలు జరిగాయి. పంజాబ్ విజేతగానూ, ఆంధ్రప్రదేశ్ ద్వితీయస్థానం, తమిళనాడు తృతీయస్థానంలో నిలిచింది. పంజాబ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మధ్య సబ్ జూనియర్స్ విభాగంలో పోటీలు జరిగాయి. పంజాబ్ ప్రథమ, ఆంఆంధ్రప్రదేశ్ తరపున మంచి ప్రతిభ కనబర్చిన హస్వంత్ దీపక్ సిల్వర్‌మెడల్‌ను అందుకున్నాడు. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న తమ విద్యార్థి సిల్వర్‌మెడల్ సాధించటం పట్ల కృష్ణచైతన్య స్కూల్ ప్రిన్సిపల్ ఎల్.ప్రవీణ్‌రెడ్డి సంతోషం వ్యక్తంచేశారు. పలు క్రీడా పోటీల్లో తమ విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తూ అత్యుత్తమ ఫలితాలు, పతకాలు సాధిస్తున్నారని ప్రవీణ్‌రెడ్డి వివరించారు. ఏటేటా పదోతరగతి ఫలితాల్లోనూ తమ విద్యార్థులు మంచి ఉత్తీర్ణతా శాతాన్ని సాధిస్తూ తమ పాఠశాల ఖ్యాతిని మరింత పెంచుతున్నారన్నారు. హష్యంత్‌కు కోచ్ కబీర్ శిక్షణ ఇచ్చారు.

**హష్వంత్ దీపక్‌కు ఘన స్వాగతం**

జాతీయస్థాయి పోటీల్లో పతకాన్ని సాధించిన రామిశెట్టి హస్వంత్ దీపక్‌కు కృష్ణచైతన్య స్కూలు 9,10 తరగతి విద్యార్థులు శుక్రవారంనాడు ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా పూలు చల్లుతూ అభినందించారు. కృష్ణచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ లకిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, ఎల్.చంద్రావతి సారధ్యంలో ఉపాధ్యాయ బృందం అభినందించిన వారిలో ఉన్నారు. అనంతరం పూలబొకే, శాలువా, మెమొంటోతో ప్రవీణ్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. హస్వంత్ దీపక్‌తోపాటుగా తల్లిదండ్రులు సుబ్బారావు, హేమలతలను కూడా సత్కరించారు. పెద్దఎత్తున బాణాసంచా కాల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఎపిఎన్‌జివోస్ కంకిపాడు నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాశక్తి-కంకిపాడు** : ఏపీఎన్జీజీవోస్ అసోసియేషన్ కంకిపాడు తాలూకా నూతన కార్యవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది.స్థానిక కోదండ రామాలయ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శిగా పురుషోత్తమరాజు, ప్రత్తిపాటి కృష్ణారావు ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అలాగే 17 మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఎలక్షన్ ఆఫీసర్గా నగేష్ బాబు, రామ కోటేశ్వరరావు వ్యవహరించారు. నిమ్మగడ్డ బసవయ్య, నీలాపు మురళీకృష్ణ, ఇతర కార్యవర్గ సభ్యులతో 17 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎపిఎన్జీ జిఓ అధ్యక్షులు ఆకూరి శ్రీనివాసరావు, కార్యదర్శి వెంకటేశ్వరావు సమక్షంలో జరిగింది.

## ఉషారామాలో జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం

**ప్రజాశక్తి-ఉంగుటూరు** : తేలప్రోలులోని ఉషారామా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలోని ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇంధన పొదుపు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు పోస్టర్ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ఇంధన వినియోగాన్ని తగ్గించడం, విద్యుత్ పొదుపు మార్గాలు, పునరుత్పాదక శక్తి వనరుల వినియోగం గురించి ఆకర్షణీయమైన పోస్టర్లను రూపొందించి ప్రదర్శించారు. ఈఈఈ విభాగ ప్రముఖులు డా. కె. నరేష్ విద్యార్థుల్లో ఇంధన సంరక్షణ అవగాహన ప్రాముఖ్యాన్ని వివరించారు. ఉత్తమ పోస్టర్లను రూపొందించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ జిఎస్ విఎస్ ప్రసాద్ బహుమతులను ప్రదానం చేశారు.

## నవోదయ ప్రవేశ పరీక్షకు 53 మంది హాజరు

**ప్రజాశక్తి-మొవ్వ** : మొవ్వ పిఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం ప్రభుత్వ పాఠశాలలోని ఐదవ తరగతి విద్యార్థులకు వేలేరు నవోదయ పాఠశాలలో ఆరవ తరగతిలో చేరటానికి ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలాల నుంచి వందమంది పిల్లలకి 53 మంది (47 మంది గైర్హాజరు) హాజరయ్యారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు రెండు గంటల పాటు జరిగిన ఈ పరీక్షలకు పరిశీలకునిగా చినముత్తేవి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పామర్తి శ్రీనివాసరావు వ్యవహరించగా ముఖ్య పరీక్షా అధికారిగా మొవ్వ జిల్లా పరిషత్.హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నిమ్మగడ్డ ఉమాశ్రీ కొనసాగారు.

# రాజీ పడటమే రాజమార్గం : జడ్జి

**ప్రజాశక్తి మచిలీపట్నంఅర్బన్ :** జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టులలో పెండింగ్ కేసులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు, కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ వినియోగించు కోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి తెలిపారు. శనివారం మచిలీపట్నం లోక్ అదాలత్ బెంచి వేదికలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఏళ్ల తరబడి కేసులు పెండింగ్లో ఉండి కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం డబ్బు వృథా చేసుకుంటున్న వారు లోక్అదాలత్‌లో రాజీ పడి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టు సముదాయాలలో 42 బెంచీలు లోక్అదాలత్ నిర్వహణ కోసం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం 40 వేలకు పైగా

మాట్లాడుతున్న జిల్లా జడ్జి జి. గోపి

కేసులు పరిష్కారమైనట్లు ఆయన తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వి రామకృష్ణయ్య పాల్గొన్నారు.

## పలు విద్యాసంస్థలకు జాతీయ స్థాయి స్కూల్ ఎక్స్ లెన్స్ అవార్డులు

**ప్రజాశక్తి - గుడివాడ/నందివాడ :** హైదరాబాద్‌లో హైటెక్స్ ప్రాంగణం జరిగిన విద్యా సంబంధిత కార్యక్రమంలో బ్రెయిన్ ఫీడ్ ఈటి టెక్ వారు జాతీయ స్థాయిలో ప్రకటించిన స్కూల్ ఎక్సలెన్స్ అవార్డులను గుడివాడకు చెందిన నాలుగు ప్రముఖ విద్యాసంస్థలు అందుకున్నాయి. విద్యా ప్రమాణాలు, నవీన బోధన పద్ధతులు, విద్యార్థుల సమగ్రాభివృద్ధి, సాంకేతికత ఆధారిత బోధన విధానాలు, నిర్వహణా నైపుణ్యాల పరంగా ఈ పాఠశాలలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ ప్రతిష్టాత్మక అవార్డులను సొంతంచేసుకున్నాయి. ఈ అవార్డులను గుడివాడలోని విద్యావికాస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, గుడివాడ వికాస్ రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, గుడివాడ విద్యాలయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, నందివాడ మండలం జనార్ధనపు

అవార్డులు అందుకుంటున్న దృశ్యం

రంకు చెందిన శుభోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లు ఉన్నాయి. ఈ పురస్కారాలను స్వీకరించిన స్కూల్ డైరెక్టర్‌లు కొమ్మినేని సాంబశివరావు, బొప్పన వెంకట విజయభాస్కర్, సజ్జా అనిల్‌కుమార్, పుట్టి రామచంద్రశేఖర్‌లు మాట్లాడుతూ నూతన సాంకేతికత, విలువలతో కూడిన బోధన, శ్రేష్టమైన విద్యా వాతావరణం ఏర్పాటుకు తమ కృషిని మరింతగా విస్తరిస్తామని తెలిపారు.

## వివి ఇనిస్టిట్యూట్‌లో ఫ్రెషర్స్ డే వేడులకు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలోనూ ముందుండాలని వివి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు అన్నారు. స్థానిక వి. వి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సాంస్క తిక కార్యక్రమాల్లోనూ పాల్గొని సమగ్ర వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. తరువాత మొదటి, రెండవ సంవత్సర విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలలో నృత్య ప్రదర్శనలు, స్కిట్‌లు, ఫ్యాషన్ వాక్ వంటి సాంస్క తిక కార్యక్రమాలతో పాటు, సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు కొన్ని సరదా కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా జూనియర్ విద్యార్థి లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు డా. ఎస్.కె. అమినాబీ, డా. పి.రవిష, డా.టిప్రశాంతి, టి. బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

లైట్లు అందిస్తున్న దృశ్యం

## కొండలమ్మ దేవస్థానానికి విద్యుత్ లైట్లు అందజేత

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ముదినేపల్లి వాస్తవ్యులు చిలుకూరి రామకృష్ణ, చిలుకూరి నాగపద్మ దంపతులు శ్రీ అమ్మవారి దేవస్థాన మునకు రూ.50 వేల విలువ చేసే 8 ఎల్ఈడి స్ట్రీట్ లైట్స్ కానుకగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే. వెంకట విష్ణు మోహన్ రావు కు శనివారం అందజేశారు. వారికి ఆలయ మర్యాదలతో శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదం అందజేశారు.

## సెమీక్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి-ఉంగుటూరు - (గన్నవరం)** : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో వాకర్స్ అసోసియేషన్ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాకర్స్ జిల్లా గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. సిఎస్ఐ టౌన్ చర్చి పాస్టర్ దిలీప్ నేతృత్వంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి క్రీస్తు బోధనలు అనుసరించాలని, ప్రేమ-దయతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈసందర్భంగా అసోసియేషన్ కార్యవర్గ అధ్యక్షులుగా కేవీఆర్ కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాశక్తి-గన్నవరం** : గన్నవరం మండలంలోని తెంపల్లి సిపిఎం కార్యాలయంలో శారా ఐ కేర్ విజయవాడ వారి సౌజన్యంతో సిపిఎం తెంపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఐ క్యాంపు నిర్వహిం చారు. ఈ క్యాంపులో డాక్టర్ ఎ. బాలాజీ 55 మందికి కంటి చికిత్స లు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 15 మంది కి కళ్ళ జోళ్ళు సిపార్స్ చేశారు. మరో 10 మందికి శుక్లాలు తొలగించడం కోసం కంటికి శస్త్ర చికిత్స లు అవసరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ పార్టీ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ గొంగటి వీర్రాజు, కె వీర గంగాధరరావు, జి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

## చిన్నారులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** : అనారోగ్య సమస్యలను ఆత్మస్థయిర్యంతో ఎదుర్కొని, జీవితంలో పురోగతి సాధించాలని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కెవి రామకృష్ణయ్య పేర్కొన్నారు. లీడ్స్ కేర్ సపోర్ట్ సెంటర్ అధ్వర్యంలో ముస్తాఖాన్ పేటలో బెరకా మినిస్ట్రీస్ సంస్థ ప్రత్యేక ఆరోగ్య అవసరాలు గల, చిన్నపిల్లలకు పౌష్టిక ఆహర కిట్ల పంపిణి కార్యక్రమంలో రామకృష్ణయ్య పాల్గొన్నరు. ప్రత్యేక ఆరోగ్య అవసరాలు గల, చిన్నారులు పౌష్టికాహార సహయంతో విద్యపై దృష్టిసారించి ,ఉన్నత శిఖరాలకు ఎదగలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో లీడ్స్ కేర్ సపోర్ట్ సెంటర్ ప్రాజెక్టు డైరెక్టర్ డి. సమాధానం, బెరాక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్, బెరాక మినిస్ట్రీస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కాగిత రమాదేవి, సభ్యులు కప్పిరీ ఆశీర్వాదం, వల్లివేటి వంశీ , కొక్కిలిగడ్డ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**ప్రజాశక్తి-గుడివాడ** : స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వగృహం వద్ద శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, కాకర్ల వీధిలోని శ్రీ వేణుగోపాల స్వామి

వారి దేవాలయాల్లో జరుగునున్న వార్షిక ధనుర్మాస మహెూత్సవాల ఆహ్వాన పత్రికలను, ఆలయాల కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరిగే ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఈనెల 16వ తేదీన ప్రారంభమై జనవరి 14వ తేదీ వరకు జరిగే వార్షిక ధనుర్మాస మహెూత్సవాలను ఆవిష్కరించుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో అలయ ఇఓ కందుల గోపాలరావు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ లింగం శివరాంప్రసాద్, శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ అంగడాల సతీష్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కోట సాయి

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : నియోజకవర్గ టిడిపి తెలుగు యువత నాయకులు కోట సాయి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును శనివారం కలిశారు. ముఖ్య మంత్రిని ఆయన స్వగృహం వద్ద కలసి సీఎంతో కొంచేపు ముచ్చటించినట్లు కోట సాయి తెలిపారు. నియోజక వర్గంలోని యూత్ విభా గంలో పార్టీ అభివృద్ధి గురించి, యువతను ఆకర్షించే విధంగా కార్యక్ర మాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు సాయి తెలిపారు.

ముఖ్యమంత్రితో కోట సాయి

### ఆర్టీసీ చైర్మన్ ను కలిసిన ఎపిపి

అవనిగడ్డ కోర్టులో నూతనంగా నియమితులైన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) కర్ర సుధాకర్ ఆర్టీసీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్యలను మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం మచిలీపట్నంలోని నారాయణరావు ఇంటికి వెళ్లి వారిని కలిశారు. పార్టీ నాయకులు బండే శ్రీనివాసరావు, పర్చూరీ. దుర్గాప్రసాద్, మేడికొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్తుల్లో పలు కేసులు పరిష్కారం

**ప్రజాశక్తి-మైలవరం :** జాతీయ లోక్ అథాలత్‌లో భాగంగా మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 1892 కేసులు పరిష్కారమైనట్లు జడ్జి ఎం శైలజ తెలిపారు. కక్షిదారుల మధ్య రూ.26,016, 850 సర్దుబాటు జరిగిందన్నారు. రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్ మనోవర్తి, బ్యాంకు, ఎస్ టి సి కేసులు కక్షిదారుల మధ్య రాజీ చేసుకుని సమయం డబ్బు ఆదా చేసుకోవాలని ముందుగా కక్షిదారులకు సూచించారు. ఈ సమావేశంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, సీనియర్ న్యాయవాదులు పి వీ శేషగిరిరావు, బుద్ధవరపు వెంకటరావు, వీటి కిషోర్, ప్రసాద్, రవి కుమార్, కక్షిదారులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కంచికచర్ల :** కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసలలో శనివారం నందిగామ జెఎఫ్‌సిఎం కోర్టులో జరిగిన మెగా లోక్ అదాలత్ లో 92 కేసులను పరిష్కరించినట్లు ఎక్సైజ్ సిఐ అఫ్రవున్నీసా బేగం తెలిపారు. ఈ కేసులకు సంబంధించి జడ్జి షేక్ రియాజ్ నిందితులకు రూ.2,27,365 జరిమానాలు విధించారని తెలిపారు. ఈ కేసులను మెగా లోకదాలత్ లో పరిష్కారానికి కషి చేసిన కంచికచర్ల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అఫ్తపున్నిసా బేగం మరియు కోర్టు కానిస్టేబుల్స్ రవి కిషోర్ ను జడ్జి షేక్ రియాజ్ అభినందించారు.

మైలవరంలో లోక్ అధాలత్ నిర్వహిస్తున్న జడ్జి

తిరువూరులో..

కంచికచర్లలో..

**ప్రజాశక్తి - తిరువూరు :** తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 3333 కేసుల్లో కక్షిదారులు రాజీ పడినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల వెంకటరెడ్డి తెలిపారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అట్లూరి సింధూర, ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కె.సూర్యతేజ సమక్షంలో 23 సివిల్ కేసులు, 3310 క్రిమినల్ కేసులు రాజీ అయినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపిపి షేక్ బడేమియా, లోక్‌అథాలత్ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్, షేక్ సుభాని, సీనియర్ న్యాయవాదులు అత్తునురి ప్రభాక రరెడ్డి, సంకురాత్రి జనార్దనరావు, తిరువూరు, విస్సన్నపేట, ఏ.కొండూరు, గంపలగూడెం, చాట్రాయి పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ పర్యటన

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం:** కొండపల్లి మునిసిపాలిటీలోని ఏడో వార్డులో శనివారం కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు శనివారం పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్య ఉన్నట్లు స్థానికులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. దామెర్ల వారి వీధిలో తాగునీటి పైప్ లైన్ కోసం రోడ్డును తవ్వి పూడ్చకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, ఆ రహదారికి మరమత్తులు చేయాలని, అదే విధంగా ఆర్‌సిఎం కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సమస్యలపై చైర్మన్ చిట్టిబాబు స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మునిసిపాలిటీ కమీషనర్ వెంకటరత్నం, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, కరిమికొండ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## 20న కెబిఎన్‌లో కాన్ఫ్లుయెన్షియా 2కె25

**ప్రజాశక్తి - విజయవాడ సిటీ :** విద్యార్థుల్లో నాయకత్వం, మేనేజ్మెంట్ నైపుణ్యాలు పెంపొందించేందుకు తమ కళాశాల ఆధ్వర్యంలో మేనేజ్మెంట్ విద్యార్థులకు కాన్ఫ్లుయెన్షియా 2కె25 పేరుతో జాతీయస్థాయి పోటీలు ఈ నెల 20న నిర్వహించనున్నట్లు కెబిఎన్ కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు చెప్పారు. పోటీల వివరాలతో కూడిన గోడపత్రికను శనివారం తమ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఏటా తమ కళాశాల మేనేజ్మెంట్ విభాగం నిర్వహిస్తున్న ఈ పోటీలకు విశేషమైన ఆదరణ లభిస్తోందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ బిజినెస్ క్విజ్, ప్రొడక్ట్ లాంచ్, హెచ్ఆర్ హంట్, స్టాక్ మార్కెట్ సిమ్యులేషన్, గ్రూప్ డాన్స్, ఫ్యాషన్ షో, ఇన్‌స్టా రీల్స్ మేకింగ్, స్పాట్ ఫోటోగ్రఫీ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇతర వివరాలకు 9441129108, 9100864160 నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఎస్.కె.పి.వి.వి. గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ అకాడెమిక్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పి.ఎల్.రమేశ్, కాన్ఫ్లుయెన్షియా కన్వీనర్ ఎన్.హేంరంత్ కుమార్, కో-కన్వీనర్ డి. పవన్ కుమార్ పాల్గొన్నారు.

## ఈ ఆటో అందజేత

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** ప్రతిరోజు ఇంటింటికి తడిచెత్త-పొడి చెత్త సేకరణ ఇంకా సమర్ధవంతంగా సేకరించుటకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వారు రెడ్డిగూడెం గ్రామపంచాయతీకి పవర్ ఆటో (ఈ - ఆటో) కేటాయించడడమైందని తెలిపారు. ఆటోను శనివారం గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లాది రాణి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండపల్లి వెంకటేశ్వరరావు (బాబు) ,పిఎసిఎస్ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**ప్రజాశక్తి-వత్సవాయి :** మండలంలోని వేముల నర్వ గ్రామానికి చెందిన చినతల దేవి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చికిత్సకు అవసరమైన ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.1,25,000 విలువైన ఎల్‌ఒసిని శనివారం శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తమ నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్‌కు సన్మానం

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా జగ్గయ్యపేట పట్టణం విలియంపేటకు చెందిన మల్లెల సీతమ్మను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శనివారం పట్టణంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను ఆయన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లెల సీతమ్మను శాసనసభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, ఏలూరు గోపాలరావు, గుత్తికొండ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. మల్లెల కొండా ఇంటి వద్ద జగ్గయ్యపేట మార్కెట్ యార్డు చైర్మన్ పదవి చేపట్టనున్న దళిత మహిళ సీతమ్మను నియోజకవర్గ యస్.సి సెల్ నాయకులు సన్మానించారు.

## నవోదయ పరీక్షకు 35.34 శాతం మంది హాజరు

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** రాష్ట్రవ్యాప్తంగా శనివారం జరిగిన నవోదయ పరీక్షల ఎంట్రన్స్‌కు పట్టణంలోని బాలుర పాఠశాలలో మొత్తం 234 మందికిగాను 71 మంది హాజరయ్యారు. హనుమాన్ జంక్షన్ దగ్గరలోని వేలేరు నవోదయ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశం కోసం పరీక్ష నిర్వహించారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఈ ప్రవేశానికి పరీక్ష నిర్వహించారు. నవోదయ నుండి డిపార్ట్మెంట్ ఆఫీసర్ శ్రీధర్ హాజరై పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు చీఫ్ సూపర్డెంట్‌గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, తనిఖీ ఆఫీసర్‌గా ఎంఈఓ ఎల్ చిట్టిబాబులు వ్యవహరించారు.

## కాలువలో పడి వ్యక్తి మృతి

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని అన్నవరం గ్రామానికి చెందిన కాకర్ల రమేష్ (38) పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్లి కాలువలో పడి మృతి శనివారం చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్ట్ మర్డర్ నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుద్ఘాతంతో గేదె మృతి

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని షేర్ మహ్మద్ పేట గ్రామానికి సమీపంలోని పంట పొలాల్లో విద్యుత్ వైర్లు పడిపోవడం వలన విద్యుత్ షాక్ తగిలి పొలంలో గడ్డి మేస్తున్న వెలగపూడి కృష్ణా రెడ్డికి చెందిన గేదె మృతి చెందింది. విద్యుత్ అధికారులు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

## పౌష్టికాహారం పంపిణీ

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిఫోర్‌లో భాగంగా రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు, నిరు పేద వయోవృద్ధులకు రూ.10 వేల విలువైన పౌష్టికాహారాన్ని శనివారం బాలల సంరక్షణ అధికారి ఎం రాజేశ్వర్ చేతుల మీదుగా అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు, ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ నిర్వహణ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని ట్రస్ట్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రాజేశ్వరరావు మాట్లాడుతూ పేదరిక నిర్మూలనలో ట్రస్టు సేవలు మరువలేనివని కొనియాడారు. పట్టణ పరిధిలో బాల్య వివాహాల నిర్మూలనపై సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి రామచంద్ర సహకరించగా శ్రేయస్సు సిబ్బంది రాజశేఖర్, లక్ష్మి, ట్రస్ట్ ప్రతినిధులు రాయపూడి వెంకటేశ్వరావు, చిట్టూరి నరసింహారావు, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్, ట్రస్ట్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం పథకానికి విరాళం

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుచున్న నిత్యాన్నదాన పథకానికి శనివారం అల్లినగరంకు చెందిన కీర్తిశేషులు సూర్యదేవర రామయ్య, వరలక్ష్మి జ్ఞాపకార్థం సూర్యదేవర శ్రీనివాసరావు రూ.10,116 విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా సిబ్బంది శ్రీ స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేయడం జరిగినదని ఆలయ ధర్మకర్తలు మండల చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ మరియు ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారి కే సాంబశివరావు తెలిపారు.

## ఆర్‌టిసి బస్సును ఢీకొన్న ట్రాక్టర్

**ప్రజాశక్తి-మైలవరం :** ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ట్రాక్టర్ ఢీకొని అదుపుతప్పి పార్కింగ్ ప్రదేశంలో ఉంచిన ద్విచక్ర వాహనాలపైకి వెళ్ళటంతో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటన మైలవరం ఎల్‌బిఆర్‌సి ఈ కళాశాల వద్ద శనివారం జరిగింది. మండలంలోని పొందుగుల గ్రామం నుండి మైలవరం ఏఎంసీకి దాన్యంలోడుతో ట్రాక్టర్ వెళుతుంది. ఈ క్రమంలో విజయవాడ నుండి మైలవరం వస్తున్న ఆర్టీసీ బస్సును ఎల్బీఆర్ సీఈ కళాశాల వద్ద ఢీకొని అదుపుతప్పి ఎల్బీఆర్ సీఈ విద్యార్థులు పార్కింగ్ చేసి ఉన్న వాహనాలపైకి దూసుకు వెళ్లింది. దీంతో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఆర్టీసీ బస్సు పాక్షికంగా దెబ్బతింది. బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదానికి ట్రాక్టర్ డ్రైవర్ తాగి డ్రైవింగ్ చేయడమే కారణమని తెలిసింది.

## విద్యార్థినికి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - తిరువూరు :** గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతిలో 522 మార్కులు పొందిన కొంగల తేజశ్రీకి సప్తగిరి గ్రామీణ బ్యాంక్ వావిలాల మేనేజర్ ఎస్‌వివిఎస్‌ఆర్ ఆంజనేయులు సౌజన్యంతో శనివారం సాయంత్రం రూ.5 వేలను పాఠశాల పూర్వ ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం.రాంప్రదీప్ అందజేశారు. పాఠశాల సిబ్బందితో కలిసి గానుగపాడులో నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.సాయిరాం, డి.సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యఘర్ పథకంపై అవగాహన

**ప్రజాశక్తి -పెనుగంచిప్రోలు :** మండల పరిషత్ కార్యాలయంలో సూర్యఘర్ పథకానికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం విద్యుత్ శాఖ తరపున స్టాల్ ఏర్పాటు చేశారు. స్టాల్ వద్ద విద్యుత్ లైన్‌మెన్ మునియా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం గురించి గురించి ప్రజలకు వివరించారు. రాయితీపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని విద్యుత్తు బిల్లు తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్కపూర్ గాంధీ, పాల్గొన్నారు.

## వైసిపి పాలనలోనే ఎంపిడిఒలకు ఉద్యోగోన్నతులు

**ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు :** దాదాపు 25 వేలకు పైగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఎంపీడీవోలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి ఉద్యోగన్నతులు కల్పించారని వైసిపి ఎంపీపీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మార్కపూడి గాంధీ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ వార్డు సచివాలయాలు అత్యంత సమర్ధవంతంగా పనిచేసేందుకు పంచాయతీరాజ్ శాఖలో కొత్త డిఎల్పిఓ పోస్టు సృష్టించారని తెలిపారు. ఆ శాఖ పేరు మార్చి డిడిఓగా పదివేల మందికి పదోన్నతులు కల్పించినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వ్యవస్థను అమల్లోకి తెచ్చిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు.

సాయం అందిస్తున్న దృశ్యం

## పేద కుటుంబానికి సాయం

**ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్** : ఎయింట్ పనులు చేసుకునే సయ్యద్ గౌస్‌కి గుండె సంబంధిత ఆరోగ్య సమస్య వల్ల శస్త్ర చికిత్సకు చేయాల్సిరాగా రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ శిష్టకర్ణాల సాధికార సమితి కన్వీనర్, మచిలీపట్నం పదో క్లస్టర్ ఇంచార్జ్ ఆక్కు మహంతి రాజా విజయవాడ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ఫీజు తగ్గించే విషయంలో సహకరించారు. అలాగే శనివారం ఆయన చేతుల మీదగా మేమున్నాం సేవా సంస్థ తరపున ఆ కుటుంబానికి పదివేల రూపాయల నగదు,రెండు నెలలకు సరిపడా పచారీ సరుకులు ,బియ్యం, పండ్లు పేషెంట్‌కి అందించి కుటుంబ యోగక్షేమాలు తెలుసుకుని వారికి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం రెండవ డివిజన్ ఇంచార్జి శొంఠి ప్రసాద్, మేమున్నాం సేవా సంస్థ ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం, సభ్యులు పట్టిసపు పవన్ కళ్యాణ్, బండారులంక నాంచారయ్య, స్థానికులు పాల్గొన్నారు.

తోపుడుబండి అందిస్తున్న ఎంఎల్ఎ బోడేప్రసాద్

## తోపుడు బండి అందజేత

**ప్రజాశక్తి-కంకిపాడు** : పెనమలూరు నియోజకవర్గ కార్యాలయంలో తాడిగడప మున్సిపాలిటీ యనమల కుదురు గ్రామానికి చెందిన బండి సుగుణ కుమారికు జీవనోపాధి నిమిత్తం తోపుడు బండిని శాసనసభ్యులు బోడే ప్రసాద్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్, పెనమలూరు మండల టిడిపి అధ్యక్షులు కోయా ఆనంద్, యనమల కుదురు క్లస్టర్ 3 ఇంచార్జ్ అనంతనేని చంద్రశేఖర్ ఆజాద్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డోకిపర్రు ఆలయంలో అన్నదానం

**ప్రజాశక్తి గుడ్లవల్లేరు** : డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు : మంత్రి

**ప్రజాశక్తి-మొవ్వ** : ధాన్యం కొనుగోలు విషయంలో అటు రైతు సేవా కేంద్రాలు ఇటు మిల్లర్లు కలిసి కుమ్మక్కై రైతులు తీవ్రంగా నష్టపోయేట్లు ఇబ్బందులు గురిచేస్తున్నాయని రాష్ట్ర గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తన స్వగ్రామమైన పామర్రు నియోజకవర్గంలోని కారకంపాడు గ్రామానికి శనివారం విచ్చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు విషయంలో పలువురు రైతులు తాము పడుతున్న ఇబ్బందులను ఆయనతో పాటు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో అయ్యంకి ఆర్.ఎస్.కె. ఇంచార్జ్‌గా కొనసాగుతున్న ఎఫ్.పీ.ఓ టీమ్ లీడర్ మాచర్ల శ్రీకాంత్‌తో మంత్రి సారథి ఈవిషయం చర్చించి రైతులకు ఏ విధమైన ఇబ్బందులు రాకుండా వ్యవహరించాలని ఆదేశించారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను గిట్టుబాటు ధర రాకుండా చేస్తూ వారి సొమ్మును దళారీలు దోచుకునే విధంగా వ్యవహరిస్తున్నారంటూ ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులపై మండిపడ్డారు. ఇదే సమయంలో పెదముత్తేవి నుంచి ధాన్యం లోడుతో వస్తున్న లారీలను ఆపి దానికి సంబంధించిన వివరాలు సేకరించి ఆ ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. దానిలోని తేమ శాతం ప్రకారం బస్తాధాన్యం1630 రూపాయలు చెల్లించాల్సి ఉండగా 1450 రూపాయలకు కొనటం పట్ల మంత్రి కమిషన్ వ్యాపారస్తుడని నిలదీశారు. ఇదే సమయంలో జిల్లా స్థాయి అధికారులతో, సివిల్ సప్లైస్ మేనేజర్, మొవ్వ తహసిల్దార్ తో మాట్లాడారు.

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

## పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో గ్రామపంచాయతీ భవనం, రైతు సేవ కేంద్రంను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరిలు శనివారం ప్రారంభించారు. అలాగే పెందూరు గ్రామంలో 20 లక్షలు విలువ గల అంతర్గత సిసి రోడ్డును, అలాగే కృత్తివెన్ను మండలంలో కుర్తి వెన్ను గ్రామం నుండి పీతలావరకు రోడ్డును కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్, డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసి రావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ భూపతి రమేష్, రాష్ట్ర బీసీ కో-ఆపరేటివ్ డైరెక్టర్ అంగర రంగనాథ్, మల్లేశ్వరం సర్పంచ్ చెన్ను శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి గూడూరు** : గూడూరు మండలం గూడూరు గ్రామంలో ఎన్టీపీసీ వారి సి ఎస్ ఆర్ నిధులు 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటి హాల్‌ను శనివారం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, స్థానిక శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా బాలశౌరి మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు మండలంలో మాట్లాడుతున్న ఎంపి

# చల్లపల్లి లయన్స్ క్లబ్‌కు అవార్డులు

**ప్రజాశక్తి చల్లపల్లి** : సేవల్లో మేటిగా నిలిచే లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వీఆర్కే.నగర్ కు 2024-25 సంవత్సరంలో అందించిన ఉత్తమ సేవలకు జిల్లాస్థాయిలో పలు అవార్డులు లభించాయి. ఇటీవల జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో మాజీ జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి నుండి క్లబ్ ప్రతినిధులు అవార్డులు స్వీకరించారు. చల్లపల్లి లయన్స్ క్లబ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముమ్మనేని నాని, వరదా హరిగోపాల్, కోశాధికారి నర్రా సాయిబాబులు అవార్డుల వివరాలు శనివారం తెలియచేశారు. చల్లపల్లి లయన్స్ క్లబ్ కు ఉత్తమ సర్వీస్ క్లబ్, ఉత్తమ ఐఓఎల్ క్యాంపు అవార్డు, పర్మినెంట్ ప్రాజెక్టు విభాగంగా లయన్స్ మల్టీపర్పస్ సర్వీస్ సెంటర్ కు కాంప్రహెన్సివ్ కమ్యూనిటీ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రత్యేక ప్రశంస (స్పెషల్ అప్రిసియేషన్) అవార్డులను రక్తదాన శిబిర నిర్వహణకు గాను తగిరిశ సాంబశివరావుకు, స్వచ్ఛభారత్ విభాగంలో మోపిదేవి వెంకటేశ్వరరావుకు, ఉత్తమ అధ్యక్షునిగా రాయపాటి రాధాకృష్ణ, ఉత్తమ కార్యదర్శిగా కస్తూరి వెంకట వరప్రసాద్, ఉత్తమ కోశాధికారిగా ముమ్మనేని నానిలకు అవార్డులు అందాయి. డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డు అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ నర్రా సాయిబాబుకు లభించింది. ఈ కార్యక్రమంలో క్లబ్ పెద్దలు ఎస్ఏ.భాషా, ఉప్పల సాంబశివరావు, దుబ్బుల సాం బశివరావు, రాయపాటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో ఇబ్బందుల్లేకుండా చూడాలి

**ప్రజాశక్తి-కోడూరు** : ధ్యానం కొనుగోలులో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు ప్రజా ప్రజా ప్రతినిధులు కోరారు. శనివారం ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి మాట్లాడుతూ కోడూరు మండలంలో మండల పరిషత్ నిధుల నుండి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. జెడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ కోడూరు మండలంలో 11 సచివాలయాలకు గాను కేవలం నలుగురు డిజిటల్ అసిస్టెంట్లు మాత్రమే అందుబాటులో ఉన్నారని, తక్షణమే సచివాలయాల్లో డిజిటల్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కోడూరు నుండి అవనిగడ్డ మీదగా మచిలీపట్నంకు బస్సు సర్వీస్ నడపాలని ఎంపీటీసీలు కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సుధా ప్రవీణ్ , తాసిల్దార్ జలగం సౌజన్య కిరణ్మయి, ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్, ఏవో ఎం శ్రీధర్, ఎంపీటీసీలు ముక్కు వెంకటేశ్వరరావు, చేబోయన లీలావతి, బడే హేమ గంగాధర్ రావు, తిమ్మన వెంకట నాంచారయ్య, లంకే భాస్కరరావు పాల్గొన్నారు.

## విజేతలకు ఎంఎల్ఎ అభినందనలు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : గుడివాడ డివిజన్ లెవెల్ క్రికెట్ పోటీల్లో గుడ్లవల్లేరు మండలం, ఉంగుటూరు మండలంతో జరిగిన మ్యాచ్లో 53 పరుగుల తేడాతో గుడ్లవల్లేరు మండల టీం శనివారం ఘన విజయం సాధించింది. విజేతల్లో ఈ మ్యాచ్‌ను విజయపథంలో నడిపించిన గుడ్లవల్లేరు మండల టీమును గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అభినందించి ప్రశంసించారు. ఇరాన్, కొమ్మనబోయిన లక్ష్మీ శ్రీనాథ్ సెంచరీ(106), అర్ధ సెంచరీలతో(56) టీమును విజయ పదంలో నడిపించారు. ఉంగుటూరు 121/4పై గుడ్లవల్లేరు 174/1 విజయం సాధించారు

సాంబశివరావును సత్కరిస్తున్న దృశ్యం

## 'విద్యావికాస్' స్కూల్‌కు అవార్డు

**ప్రజాశక్తి-గుడివాడ** : ప్రముఖ విద్యా సంస్థ విద్యావికాస్ స్కూల్ వరుసగా మూడు సంవత్సరాలుగా ట్రైల్ బ్రేజర్ అవార్డు సాధించడం గొప్ప విషయమని పాఠశాల ప్రిన్సిపల్ చాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక విద్యావికాస్‌లో డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావుకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ 2023 నుండి వరుసగా మూడవ సారి ట్రైల్ బ్లేజర్ అవార్డును సాధించి హట్రిక్‌గా నిలిచిందన్నారు. ముప్పాళ్ల సుబ్బారావు దూరదృష్టి, డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు నిరంతర శ్రమ వల్లే విద్యావికాస్ నేడు ఈ అవార్డులు సాధించయన్నారు. సిబ్బంది ఉమాదేవి, విజయలక్ష్మీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైసిపి నేత బాబురావుకు పరామర్శ

**ప్రజాశక్తి - మోపిదేవి** : ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న మోపిదేవి మండలం, మేళమర్తిలంక గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారు బాబురావును మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గరికపాటి వెంకటేశ్వరరావు (బుల్లి), కోసూరివారిపాలెం గ్రామం వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు గరికపాటి రేణుకయ్యా, వైఎస్ఆర్సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అలాగే మోపిదేవి మండలం కోసూరువారిపాలెం గ్రామ ప్రముఖులు, మండలి వెంకట కృష్ణారావు అనుచరులు కోసూరు మురళీ ప్రసాద్ (68) భౌతికకాయానికి శుక్రవారం రాత్రి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ ఘనంగా నివాళులు అర్పించారు. మృతుని కుమారుడు కోసూరు వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కోసూరు శివనాగ మల్లేశ్వరరావు, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కాగితాల సాంబయ్య, నీటి సంఘం మాజీ అధ్యక్షులు సనకా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మహాకుంభాభిషేకానికి ఆహ్వానం

**ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్** : కమలాత్మిక సహిత అచలా చల బోధపదేశ కైవల్య ఆశ్రమం పాగోలులో జరిగే మహా కుంభా భిషేకానికి హాజరుకావాలని మచిలీ పట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరిని ఆహ్వానించారు. శనివారం ఎంపీ కార్యాలయంలో ఆశ్రమం మేనేజింగ్ ట్రస్ట్ నిర్వాహకులు మేక సత్యనారాయణ ప్రసాద్ ఏలియాస్ బంగారు బాబు ఎంపీని దుశ్యాలువ తో ఘనంగా సన్మా నించి డిసెంబర్ 17, 18, 19 తారీకుల్లో జరిగే మహాకుంభాభి షేకం కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మంగళాపురం సర్పంచ్ డొక్కు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎంపిని సన్మానిస్తున్న దృశ్యం

# టిడ్కో లబ్ధిదారులకు తీరని కష్టాలు

ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిడ్కో) ప్లాట్లు లబ్ధిదారుల కష్టాలు తీరడం లేదు. జి ప్లస్ త్రీ కాలనీల్లో ప్లాట్లు కేటాయించక కొందరు అవస్థలు పడుతున్నారు. కేటాయించినా తాగునీరు వంటి మౌలిక వసతులు లేక గృహ ప్రవేశాలు జరగని ప్లాట్లలో విద్యుత్ మీటర్లు, ఇతర ఉపకరణాలు చోరీ కొందరిని బాధిస్తోంది. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో ప్లాట్లలోకి వెళ్లిన లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. ప్లాట్‌లు కేటాయించిన ప్రభుత్వాలు సమస్యలు పరిష్కారించపోవడంపై లబ్ధిదారులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

నగరాలు, పట్టణాల్లో గృహ అద్దెల భారం తగ్గించుకోవడానికి, సొంతింటి కలను నెరవేర్చుకోవడం కోసం 2017లో అనేక మంది టిడ్కో ప్లాట్లకు దరఖాస్తు చేసుకున్నారు. వివిధ కేటగిరీలకు సంబంధించి లబ్ధిదారులు తమ వాటా నగదును చెల్లించారు. జిల్లాలో గుడివాడ మినహా మచిలీపట్నం నగరపాలక సంస్థలో రుద్రవరం వద్ద 1,008 ప్లాట్లను 2026 జనవరి 15 సంక్రాంతి నాటికి పూర్తి చేయడానికి, ఉయ్యూరు మున్సిపాల్టీల్లో 2496 ప్లాట్లను 2026 జూన్‌కు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని ప్రభుత్వాలు చెబుతున్నాయి. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా జరిగిన జాప్యాన్ని పరిగణలోకి తీసుకోకుండా గృహ ప్రవేశాలు చేయని ప్లాట్ల రుణాలను చెల్లించాలని బ్యాంకులు నోటీసులు ఇచ్చి లబ్ధిదారులను ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒకపక్క గృహాలకు అద్దెలు చెల్లిస్తూ మరోపక్క ప్లాట్లకు కిస్తీలు చెల్లించడం తలకుమించిన

## వీక్షణం

భారంగా మారుతోందని లబ్ధిదారులు వాపోతున్నారు. మచిలీపట్నం రుద్రవరం వద్ద నిర్మించిన టిడ్కో కాలనీలో 438 ప్లాట్లను లబ్ధిదారులకు కేటాయించిన ఆరు నెలలకు తాగునీటి వసతి కల్పించారు. తాగునీటి వసతి లేకపోవడంతో లబ్ధిదారులు ప్లాట్లలో నివసించే అవకాశం లేకుండాపోయింది. దీన్ని ఆసరా చేసుకొని దొంగలు చేతివాటం ప్రదర్శించారు. విద్యుత్ మీటర్లు, సర్వీసు, అంతర్గతంగా విద్యుత్ దీపాలకు ఏర్పాటు చేసిన వైర్లు, ఇతర ఉపకరణాలను దొంగలించారు. 250 ప్లాట్లలో విద్యుత్ ఉపకరణాలు చోరీ జరిగింది. లబ్ధిదారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరిగి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసి కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పోలీసుల విచారణ నివేదిక బహిర్గతమైన తర్వాత మాత్రమే మీటర్లు ఇవ్వడం కుదురుతుందని అధికారులు చెప్పడంతో కేటాయించిన ప్లాట్లలోకి లబ్ధిదారులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా గోసంఘం వద్ద జి ప్లస్ త్రీ ప్లాట్లు నిర్మించారు. పైప్‌లైన్‌లలోని నీరు స్లాబుల ద్వారా బెడ్‌రూమ్‌లు, కిచెన్‌లలోకి కారిపోతోందని, ఉమ్మడి గృహ సముదాయాల్లో ఒక్కరొక్కరుగా ప్లాట్‌కు మరమ్మతులు చేయించుకోవడానికి వీలుపడటం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. టిడ్కో గృహాలకు మచిలీపట్నంలో ఆరు వేల మందికిపైగా దరఖాస్తు చేశారు. లబ్ధిదారులు వాటా నగదును చెల్లించారు. గత ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను సగానికి కుదించింది. లబ్ధిదారుల చెల్లించిన వాటా నగదును తిరిగి చెల్లించలేదు. ఈ నేపథ్యంలో టిడ్కో లబ్ధిదారుల సమస్యలు సత్వర పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాల్సి ఉంది.

**డిఎస్ఆర్‌వి ప్రసాద్**

## వినూత్నంగా తల్లిదండ్రులకు ఆటల పోటీలు

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్లో శనివారం పేరెంట్స్ స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు వినూత్నంగా ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. తొలుత పోటీలను ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల తల్లి దండ్రులకు క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి ఆటల పోటీలు అన్ని పాఠశాలలలో జరగాలని అపుడే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మధ్య మంచి వాతావరణం ఉంటుందని అన్నారు. స్కూల్ చైర్మన్ అట్లూరి విజయబాబు మాట్లాడుతూ బ్లూమింగ్ స్కూల్ ప్రారంభం నుండి వివిధ క్రీడా పోటీలను విద్యార్థులకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా తల్లిదండ్రులకు వాలీబాల్, కబడ్డీ, పరుగుపందెం, బాస్కెట్బాల్, త్రో బాల్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అడ్మిన్ పద్మ లత, ప్రిన్సిపాల్ హర్ కౌర్ ,పలువురు నగర ప్రముకులు పాల్గొన్నారు.

## బాలోత్సవంలో శ్రావ్య ప్రతిభ

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం:** విజయవాడ సిద్ధార్థ కళాశాలలో మూడు రోజులపాటు జరిగిన అమరావతి బాలోత్సవ్‌లో ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. ఎనిమిదవ పిల్లల పండగలో శాస్త్రీయ నృత్య విభాగం కూచిపూడి జూనియర్స్ విభాగంలో 7వ తరగతి విద్యార్థిని సంపసాల శ్రావ్య ప్రథమ బహుమతి అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి హేమలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రావ్యను నృత్యంలో తీర్చిదిద్దిన నాట్య గురువులు నాట్యాచార్యులు సప్పా శివకుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బాలోత్సవ్‌లో కోలాటం విభాగంలో సమీరా బృందం, వేస్ట్ నుండి బెస్ట్ కాన్సెప్ట్‌కు సంబంధించిన ప్రత్యేక రూపకల్పన చేసినందుకుగాను బి వనిత శ్రీ, తెలుగులో మాట్లాడటం విభాగంలో ఎన్ ప్రణీత, కవితా రచనలో కె జెస్సికాలు కన్స లేషన్ బహుమతులు అందుకున్నారని, విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్నారిలను అభినందించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామెర్ల నరసింహారావు, కుంపట్ల శారద, కె.వి కామేశ్వరి పాల్గొన్నారు.

## ఎసిటి ఫైబర్‌నెట్ ప్రత్యేక ఆఫర్లు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** అగ్రగామి ఇంటర్నెట్ సేవలందించే సంస్థల్లో ఒకటైన ఏసీటీ ఫైబర్‌నెట్, తన నెట్ వర్క్ అనుసంధానాలను మెరుగుపరుస్తూ ప్రత్యేక హై స్పీడ్ బ్రాడ్ బ్యాండ్ ఆఫర్లు తీసుకొచ్చిందని సంస్థ మార్కెటింగ్ ఆఫీసర్ రవి కార్తీక్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఇప్పుడు వినియోదారులకు దీర్ఘకాలిక ప్లాన్లపై ప్రత్యేక డిస్కౌంట్‌లు పొందొచ్చని అన్నారు. కస్టమర్లు 6 నెలల ప్లాన్లపై 5 శాతం డిస్కౌంట్, 12 నెలల ప్లాన్లపై 10 శాతం డిస్కౌంట్ ఇది అన్ని బ్రాడ్‌బ్యాండ్ స్పీడ్‌లకు వర్తిస్తుందని తెలిపారు. ఏసీటీ ఫైబర్‌నెట్ ఏఐ ఆధారిత స్మార్ట్ వైఫై, ఇంటెలిజెంట్ డేటా పరిమాణం, మేనేజ్‌మెంట్, విస్తృ త కవరేజ్, మరియు అనేక పరికరాల మధ్య సులభమైన అనుసంధానాన్ని (కనెక్టివిటీని) అందిస్తుందని తెలిపారు

## ప్రజాశక్తి విలేకరి డి.బాబురావుకు సతీ వియోగం

- **సిబ్బంది, పలువురు నేతల నివాళి**

**ప్రజాశక్తి - తోట్లవల్లూరు :** కృష్ణాజిల్లా పమిడిముక్కల మండల ప్రజాశక్తి విలేకరి దేవరపల్లి బాబురావుకు శనివారం సతీ వియోగం కలిగింది. బాబురావు సతీమణి రంగమ్మ (55) తీవ్ర అనారోగ్యంతో విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున కన్నుమూసింది. ఆమె పెదపారుపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఫిమేల్) వర్కర్‌గా పనిచేస్తున్నారు. అనారోగ్యానికి గురైన రంగమ్మ తాడిగడపలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో 20 రోజులపాటు చికిత్స పొందారు. రెండు రోజుల క్రితం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. రంగమ్మ భౌతికకాయాన్ని స్వగ్రామమైన తోట్లవల్లూరు మండలం దేవరపల్లికి తరలించారు. సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి.

**ప్రజాశక్తి సిబ్బంది సంతాపం**

రంగమ్మ మృతికి ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ, ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం.బి.నాథన్ సంతాపం తెలిపారు. విలేకరి డి.బాబురావును పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. సమన్వయ కమిటీ బాధ్యులు సిహెచ్.కృష్ణ ప్రసాద్, డి.ఎస్.ఆర్.వి.ప్రసాద్ (రాంబాబు), కె.శ్రీనివాస్, గుడివాడ డివిజన్ ఆర్గనైజర్ టి.జి.ప్రకాశరావు, విలేకరులు కె.యు.గగారిన్, కె.జాకబ్, కె.బాబురావు తదితరులు రంగమ్మ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆమె మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

**రంగమ్మ భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజాశక్తి సిబ్బంది డి.ఎస్.ఆర్.వి.ప్రసాద్, సిహెచ్.కృష్ణ ప్రసాద్, కె.శ్రీను, టి.జి.ప్రకాశరావు తదితరులు, ఇన్‌సెట్లో రంగమ్మ**

**పలువురు నేతల నివాళి**

రంగమ్మ భౌతికయాన్ని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శివనాగేంద్రం, మచిలీపట్నం పట్టణ కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, జిల్లా నాయకులు రాజేష్, జడ్‌పిటిసి సభ్యులు జొన్నల రామ్మోహన్ రెడ్డి, తోట్లవల్లూరు, పమిడిముక్కల, పెదపారుపూడికి చెందిన రంగమ్మ సహ ఉద్యోగులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. వైసిపి ఎస్‌సి సెల్ నాయకులు నడకుదురు రాజేంద్ర, పమిడిముక్కల వైస్ ఎంపిపి కొడమంచిలి మహేష్, పమిడిముక్కల, తోట్లవల్లూరు, పెదపారుపూడి మండలాలకు చెందిన పలువురు వైసిపి, టిడిపి, సిపిఎం నాయకులు రంగమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. విలేకరి బాబురావుకు సానుభూతి వ్యక్తం చేశారు.

## ఘనంగా గీతాంజలి హైస్కూల్ వార్షికోత్సవం

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్ 31వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ జి మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రా లయోల కళాశాల ఫిజిక్స్ డిపార్టుమెంటు హెడ్ తుమ్మల శ్రీకుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వికాస్ విద్యా సంస్థల ఛైర్మన్ ఎన్ నర్సిరెడ్డి, శీలం బ్రహ్మారెడ్డి, అప్సాడెమోక్రాటిక్ రాష్ట్ర అధ్యక్షులు గొల్లపూడి మోహన రావు, జిల్లా అధ్యక్షులు మల్లెల శ్రీనివాస రావు, డైరెక్టర్ కె కోటిరెడ్డి, వసంత, శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించారు, వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## 21న పల్స్ పోలియో

- **భారీగా ఏర్పాట్లు**

**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ :** ఈ నెల 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లూ చేశారని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకమార్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 54,07,663 మంది 5 ఏళ్ల లోపు పిల్లలకు 38,267 బూత్‌లలో పోలియో చుక్కలు వేసేందుకు ఇప్పటికే జిల్లాలకు 61,26,120 డోస్‌లను అన్ని జిల్లాలకు పంపించారని తెలిపారు. డిసెంబరు 21 పోలియో దినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బూత్ స్థాయిలో పిల్లలకు పోలియో చుక్కల్ని వేస్తారని, ఆరోజు పలు కారణాల వల్ల పోలియో చుక్కలు వేసుకోలేకపోయిన పిల్లలకు తిరిగి ఈ నెల 22, 23 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి 76,534 బృందాలు పరిశీలిస్తాయని మంత్రి పేర్కొన్నారు. 1704 మెడికల్ అధికారులు, 39,494 మంది ఫార్మసిస్టులు, నర్సింగ్ విద్యార్థులు, ఇతర సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, 4206 మంది పర్యవేక్షకులు నేషనల్ ఇమ్యునైజేషన్ డే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## వేగా జ్యూయలర్‌లో ప్రత్యేక ఆఫర్లు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్లను వేగా జ్యుయలర్స్ తీసుకురావడం శుభపరిణామమని మిరాయ్ సినిమా హీరోయిన్ రితిక నాయక్ తెలిపారు. ఈ ఆఫర్ పరిమిత కాలం మాత్రమే ఉంటుందని, మీ అభిరుచికి తగిన ఆభరణాలను ఈ ఆఫర్ల సమయంలో కొనుగోలు చేయాలని కోరారు. బందర్ రోడ్‌లోని వేగ జ్యుయలర్స్‌లో రానున్న పండుగల సందర్భంగా తమ కస్టమర్లకోసం ప్రత్యేక ఆఫర్లతో పాటు డైమండ్ జ్యుయలర్‌లో నూతన కలెక్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రత్యేక ఆఫర్లను నూతన కలెక్షన్లను నటి రితిక నాయక్ శనివారం ముఖ్య అతిథిగా పాల్గొని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వేడుకలకు అవసరమైన అన్ని రకాల అత్యాధునిక ఫ్యాషన్ ఆభరణాల నుంచి ప్రాచీన సంప్రదాయ ఆభరణాలు వరకు అన్ని షోరూంలలోను అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ల సందర్భంగా బంగారు ఆభరణాల తరుగులో 50 శాతం తగ్గింపు, పోల్కి ఆభరణాలపైన తయారీ తరుగు చార్జీలు ఉండవని తెలిపారు. వజ్రాభరణాల క్యారట్ ధర కేవలం రూ.49,999 మాత్రమే ఉంటుందని, ఈ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## లాజిస్టిక్స్ రంగం బలోపేతానికి కృషి

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** లాజిస్టిక్స్ పర్యావరణ వ్యవస్థలో సంప్రదాయ చేతివృత్తులవారు, మహిళల నేతృత్వంలోని సంస్థలు, ఉద్భవిస్తున్న స్టార్టప్‌లు, పరిశోధన-ఆధారిత ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడానికి అమెజాన్ కృషి చేస్తుందని సంస్థ మేనేజర్ సమీర్ కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. "కళాకారులు, వ్యవస్థాపకులు, అభివృద్ధి చెందుతున్న లాజిస్టిక్స్ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి వివిధ సంస్థలతో కలిసి పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ సహకారాలు భారతదేశ దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలకు దోహదపడే అవకాశాలు, దేశవ్యాప్తంగా కమ్యూనిటీలు, వ్యాపారాలకు ప్రాప్యత, అవకాశాన్ని విస్తరింపజేస్తాయని' తెలిపారు.